


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
సోమవారం 13 అక్టోబర్ 2025 పేజీలు 9

## ఉత్సాహంగా గ్రేస్ క్యాన్సర్ రన్



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'రన్ ఫర్ గ్రేస్-స్క్రీన్ ఫర్ లైఫ్' అనే థీమ్‌తో గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం 'గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్-2025 కార్యక్రమాన్ని నిర్వహించారు.దీనికి ముఖ్య అతిథులుగా పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ,హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్ రావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. మిగతా 2లో

## చిన్నారుల బంగారు భవిష్యత్తుకై రెండు పోలియో చుక్కలు తప్పక వేయించాలి

### - జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃచిన్నారుల బంగారు భవిష్యత్తుకోసం తల్లిదండ్రులు పల్స్ పోలియో చుక్కలను తమ చిన్నారులకు తప్పని సరిగ్గా చేయించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. అబిడ్స్ తిలక్‌నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రత్యేకంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి, 0-5 సంవత్సరాలలోపు చిన్నారులకు చుక్కల మందు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 0-5 సంవత్సరాలలోపు చిన్నారుల బంగారు భవిష్యతుకోసం పల్స్ పోలియో చుక్కలను తప్పకు వేయించాలన్నారు. భారతదేశంలో పోలియో రహిత సమాజాన్ని నిర్మించడానికి 1995లో ప్రారంభించడం జరిగిందని,ప్రపంచ ఆరోగ్య సంస్థ 2014లో దేశాన్ని పోలియో రహిత దేశంగా ప్రకటించడం జరిగిందని ఆమె గుర్తు చేశారు. పొరుగు దేశాల్లో ఇంకా పోలియో కేసులు నమోదు అవుతున్నందున దేశంలో పోలియో కేసులు నమోదు కాకుండా పోలియో కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు ఆమె తెలిపారు. జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించుకుని 2,586 పల్స్ పోలియో కేంద్రాల ద్వారా పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. జిల్లాలో 0-5 పిల్లలు 5,17,238 మంది ఉన్నారని,ఈ కార్యక్రమం ఈనెల 13వ తేదినుంచి 15వ తేదివరకు కొనసాగుతుందని,12వ తేదిన పోలియో చుక్కలు వేయించలేని



పిల్లలకు 11,200 మంది వైద్య సిబ్బంది ఇంటింటి కార్యక్రమంలో పోలియో చుక్కలు వేయిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వెంకటి,డి.ఎం.అండ్ హెచ్.ఓ. రాములు,డిప్యూటీ హెచ్.ఓ. డా. పద్మజ,మెడికల్ ఆఫీసర్ డా. దీప్తి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నార్సింగి మున్సిపాలిటీ అవినీతి అక్రమాలు, అన్ని ఇన్ని కావు...

▶▶ తాత్కాలిక కూల్చి వేతలు దేనికి సంకేతం.. ఎవరి మెప్పు కోసం ? ▶▶ బిల్డర్ హ్యాపీ నా ! డీల్ సెట్ ఆ... రేటు ఎంత !





హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ శాఖలో అవినీతి రాజ్యం ఏలుతుంది ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ , ఓ.ఆర్.ఆర్ చుట్టూ ఉన్న మున్సిపాలిటీ లో అవినీతి అక్రమాలు అన్ని, ఇన్ని కావు ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఏ.సి.బి. దాడుల్లో మున్సిపల్ విభాగము అధికారులు ఎక్కువ శాతం పట్టుబడటం గమనార్హం. ఒక వైపు ఏ.సి.బి.దాడులు జరుగుతున్న ఐ డోంట్ కేర్ అంటూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. నార్సింగి మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు.ఇదే నార్సింగి మున్సిపాలిటీ లో టౌన్ ప్లానింగ్ మహిళా అధికారిని మణి హారిక నాలుగు లక్షలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ పట్టు బడటం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని బృందావన్ కాలనీ సర్వే నెంబర్ 149, ప్లాట్ నెంబర్ 11, బ్లాక్.. సి1/10.. ఈ సర్వే నెంబర్, ప్లాట్ నెంబర్ నకిలీ ధృవ పత్రాలతో, నాలుగు అంతస్తులకు అనుమతులు తీసుకున్నారు. సర్వే నెంబర్ 149, అప్రూవ్డ్ లే.. ఔట్ ఏ కాదు..భవన నిర్మాణ అనుమతుల ధృవ పత్రంలో అప్రూవ్డ్ లే ఔట్ గా చూపిస్తూ...నాలుగు అంతస్తులకు అనుమతులు తీసుకొని ఐదు అంతస్తులు భవన నిర్మాణాన్ని ఏదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. పలు ఫిర్యాదుల అనంతరం ఈ అక్రమ భవన నిర్మాణాన్ని తాత్కాలికంగా కూల్చి వేసారు....తాత్కాలిక కూల్చివేతలు దేనికి సంకేతం , బిల్డర్ మెప్పు కోసమేనా, బిల్డర్ హ్యాపీ నా డీల్ సెట్ ఆ రేటు ఎంత అని సామాజిక కార్యకర్తలు వా.. పోతున్నారు... మన అందరికీ హీరో మహేష్ బాబు నటించిన పోకిరి సినిమా మన అందరికీ తెలిసిందే కదా...! ఆ సినిమాలోని ఒక సన్నివేశం హీరో పోలీసు అధికారికి మధ్య జరిగిన డైలాగ్ పద్మావతి హ్యాపీ నా... టైల్స్ వేస్తున్నారు అంట కదా హీరో చెప్పే డైలాగ్ ఎంత ఫేమస్ ఓ.. నార్సింగి మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ విభాగంలో అలాంటి సంఘటన ఇక్కడ రిపీట్ అవుతుంది.. బిల్డర్ హ్యాపీ నా , రేటు ఎంతకు సెట్ అయింది. అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.టౌన్ ప్లానింగ్ అధికారులకు విధుల పట్ల నిబద్ధత ఉంటే భవన నిర్మాణ అనుమతులు రద్దు చేసి సదరు నిర్మాణ దారుడిపై చట్ట పరమైన చర్యలు తీసుకొని భవన నిర్మాణాన్ని సీజ్ చేయాలి. ఈ అక్రమ నిర్మాణంపై అధికారులు ఏ విధంగా స్పందిస్తారో మరో కథనంతో మీ ముందుకు

### ముదిరాజుల అలయ్ బలయ్ బంధుమిత్రుల కలయిక

# అద్భుతం

### గంగాపురం కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గంలోని సీతాఫలమండి నామాలగుండు బిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ సికింద్రాబాద్ ముదిరాజుల సంక్షేమ సంఘం సంజీవ్ ముదిరాజ్, యాదగిరి ముదిరాజ్, సతీష్ రాజ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. మహిళల ఆటపాటలు, బతుకమ్మ కోలాటాలు బోనాల జాతర తలపించే విధంగా అలై బలై కార్యక్రమం అద్భుతంగా జరిగింది. ఈ కార్యాలయానికి ముఖ్య అతిథులుగా కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ ముఖ్య అతిథులుగా విచ్చేసారు. కన్నుల పండుగగా జరిగిన ఈ కార్యక్రమంలో కిషన్ రెడ్డి ఈటెల రాజేందర్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. కన్నుల పండుగగా జరిగిన ఈ కార్యక్మంలో కిషన్ రెడ్డి ఈటెల రాజేందర్ గారు మాట్లాడుతూ ముదిరాజులకు పూర్తిగా అండగా ఉంటామని వారికి అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తామని అందరూ ఐకమత్యంగా ఉండి హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జగన్మోహన్ ముదిరాజ్, చొప్పరి శంకర్ ముదిరాజ్, నాగేష్ ముదిరాజ్, కంటెస్ట్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, సుఖ గణేష్, కనకట్ల హరి, ఆకారం రమేష్, మేకల కీర్తి హర్ష కిరణ్, నీలం శ్రీనివాస్, విజయ ముదిరాజ్, గణేష్ ముదిరాజ్,చిరంజీవి రాజు, మేకల లక్ష్మణ్ లలు ముదిరాజ్, పిట్ల నాగేష్, నేతాజీ, నరేష్ ముదిరాజ్ అన్న, లావణ్య, ఇందిరా, వెంకటేష్, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రముఖ కళాకారులు రామలింగం ఆటపాటలతో అలంకరించారు.


# సాహిత్య సమర యోధుడు – ప్రజా వాగ్గేయ కారుడు సుద్దాల హనుమంతు


రచయిత్రి మమతా కూరెళ్ల

వనస్థలిపురం,మేజర్న్యూస్ః తొలి తెలంగాణ ప్రజాకవిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రజా వాగ్గేయ కారుడుగా, కళాకారుడిగా, అంతకు మించి క్రమ శిక్షణ కల్గిన కమ్యూనిస్టుగా ఎత్తైన కళ్లజోడు, తల పాగా చుటిట, కాలికి గజ్జె కట్టి భుజాన గొంగడి వేసుకొని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పల్లె పల్లెకు బాటగా, పాటగా ప్రవహించిన గెరిల్లా తన గొంతును పాటల తూటాలుగా మలిచి కష్టజీవుల కోసం అంకితం వ్యక్తిగా తెలంగాణ జాతి యావత్తును తన కవితల్లో వ్రాసిన ఆపర గుంభనం సుద్దాల హనుమంతు పంచరత్ర మాలికలు, కళాత్మకతను, కరున రసాత్మకతను తెలియజేస్తుంది. ఆ మహాకవి కవితల్లో ఆవేశం ఉంటుంది. ఆ అర్ధాలలో ఆలోచన ఉంటుంది. సామాజిక స్పృహతో ఆవేశంగా, అర్ధవంతంగా చేసే ఆలోచనే తెలుగు సాహిత్యంలో పాటను అస్త్రంగా ప్రయోగించిన ప్రజా శక్తులను, ఉద్యమాల బాట పట్టించిన కంచు కంఠం సుద్దాల హనుమంతు.

కవి అక్షరాలు అనేక రూపాల్లో, గుణాల్లో కనిపిస్తాయి. ఒక తెలంగాణ సమాజానికి మాత్రమే పరిమితం కాలేదు, ఆంధ్రప్రదేశ్ లో కూడా ఆయన సాహిత్య భావజాలాలు ప్రచారంతో ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న సుద్దాల హనుమంతు నిజాం నిరంకుశ పాలనపై పోరాడి, ప్రజల పక్షం నిలబడి, తన పాటలతో,ఆటలతో ప్రజా ఉద్యమాలకు ప్రచారం కల్పిస్తు ప్రజా నీకానికి జన హృదయానికి భాషను, యాషను, శ్వాసను బాణీలుగా మలిచి పాట రూపంలో బతుకు బాట లు వేసిన గుర్రం లక్ష్మీ నరసమ్మ బుచ్చిరాములుకు జన్మించిన సుద్దాల సాహిత్యంలోను, సాయుధ పోరాటంలోను, జీవన పోరాటం లోను అలుపరుగని ప్రజా కవి అని రచయిత్రి కూరెళ్ల మమత అన్నారు. స్వాతంత్ర్య సమర యోధుడు సుద్దాల హనుమంతు వర్ధంతి సందర్భంగా ఆమె సుద్దాల సాయుధ పోరాటం, జీవన పోరాటాలను వివరించారు. గుండాల మండలం సుద్దాలలో స్థిరపడడంతో ఆ ఊరు పేరే ఇంటి పేరుగా మారిన సుద్దాల జీవితమంతా పీడిత ప్రజానీకం కోసం గొంతెత్తి పాడిన సుద్దాల జీవితాన్ని నేటి ఆధునిక సాహిత్య కారులు, అధ్యయనం చేసి ఆదర్శంగా తీసుకోవాల్సిన ఉందన్నారు.

తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న అమర వీరులు రావినారాయణరెడ్డి, దొడ్డి కొమరయ్య మగ్దూం మొహినోద్దిన్, చాకలి ఐలమ్మ, అరుట్ల రామచంద్రారెడ్డి, మల్లు వెంకటనరసింహారెడ్డి, భీమ్‌రెడ్డి నర్సింహ్మారెడ్డి ఈ పోరాటంలో ఎందరో మహానుభావులు వీర వనితలు పాల్గొని భూమి కోసం, భుక్తికోసం పోరాడి తమ ప్రాణాలను త్యాగం చేసిన స్వాతంత్ర్య సమర యోధులు. 1944 వ సంవత్సరంలో భువనగిరిలో జరిగిన 11వ ఆంధ్ర మహాసభకు రావి నారాయణరెడ్డి సభ అధ్యక్షతన వహించంగా లక్షలాది ప్రజల ఆర్ధనాదాలను తన భావాలను జోడించి ఉద్యమ వాలంటీర్ ప్రజా పోరాటంలో గెలిచిన సుద్దాల కలం, గళం 1982 అక్టోబర్ 10న ఆ గొంతు మూగబోయింది. వారి ప్రజా ఉద్యమాలకు చిహ్నంగా వారి స్థూపాన్ని పెన్ను ఆకృతిలో నిర్మించారని రచయిత్రి మమత గుర్తు చేశారు.



స్వర్గీయ సుద్దాల హనుమంతు

గొల్ల సుద్దులు, లత్‌కోర్‌సాబ్, బుడబుక్కల, పక్కీరు వేషాలు, సాధువేషాలు తదితర కళారూపాల ద్వారా పీడిత వర్గాల బాధల్ని సమాజానికి తెలియజేస్తు, ఆపారమైన ఆత్మ విశ్వాసం, అలుపెరుగని వీరావేశంఆయన పాటకు బాలాన్ని బలగాన్ని సమకూర్చి పెట్టాయి, ఆయన పాటల్లో యతి ప్రాసలు అచేతనంగా ఉండేవన్నారు. ఏడో నిజాం ఉస్మాన్ అలీఖాన్ స్థాయి నుంచి గ్రామాల్లో ని దొరల వరకు సాగిన అణచివేత విధానాలకు నిరసనగా పోరాటం మొలకెత్తింది. హైద్రాబాద్ సంస్థానంలో జరిగిన అనేక అక్రమాలను, భూ స్వాముల దురాగతాలను, దొరల దౌర్జన్యాలను బుర్ర కథల రూపంలో చాటి చెప్పిన విప్లవ కారుడు సుద్దాల హనుమంతు. సుద్దాలకు చిన్న తనం నుండే నాటకాలపై ఆసక్తి పెంచుకొని ప్రజా కళారూపాలైన హరికథ, బుర్రకథ, యక్షగానాలే సాయుధ పోరాటానికి ప్రచార సాధనాలుగా ఉపయోగపడ్డాయి. ఆ రోజుల్లో ఉపన్యాసాల కంటే పాటే జనంలోకి చొచ్చుకుపోయింది. పాటే జనంలో చైతన్యం కల్గించేది. వెట్టి చాకిరి విధానాన్ని వ్యతిరేకిస్తు దొరల దౌర్జన్యాలను నిరసిస్తూ అనేక పాటలు వ్రాశారు సుద్దాల. ఇవన్ని వీరతెలంగాణ పేరుతో అచ్చు అయ్యాయి. సుద్దాల రాసిన వీర తెలంగాణ యక్షగానాన్ని ఆయన ఆరోగ్య పరంగా సగభాగాన్ని మాత్రమే పూర్తి చేశారు. మిగిలిన సగభాగం ఆ తర్వాత వారి కురుడైన డా. అశోక్‌తేజ పూర్తి చేయాల్సి వచ్చిందని తెలిపారు రచయిత్రి మమత కూరెళ్ల. ప్రజా చైతన్యం కోసం అనేక విప్లవ పాటలు రాసిన సుద్దాల హనుమంతుపై నిజాం ప్రభుత్వం అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. అపుడే సుద్దాల మనుమంతు అజ్ఞాతంలోకి వెళ్లవసలి వచ్చింది. ఆ రోజుల్లో పాటే జనంలోకి చొచ్చుకు పోయింది. పాటే జనంలో చైతన్యాన్ని కలిగించేది, ఉద్యమాన్ని ఉగ్రూతలూగించేది. నాటి పోరాటాల పాటకు నిలువెత్తు రూపం సుద్దాల. కమ్యూనిస్టు పార్టీలో సాంస్కృతిక విభాగం బాధ్యతలు స్వీకరించి బాల్యంలో తనకున్న సంప్రదాయ హరికథలు, జానపద గేయాలు, పాడిన అనుభవాన్ని జోడించి గ్రామాలు, పట్టణాల్లో మీటింగులు, పోరాటాలు జరుగుతున్న అక్షర హనుమంతు ప్రత్యక్షమయ్యేది. తనగళం, కలం, దళం కలగలిపి ప్రజల్ని ఉద్యమానికి కార్యోన్ముఖులను చేయడంతో సుద్దాల హనుమంతు పాత్ర కీలకంగా మారింది. ప్రజా ప్రభుత్వం సాధిస్తాం, నిజాములో, ప్రతి బజారులో మా ధ్వజం – ఎర్రనిది జెండా ఎగిరేస్థాం అంటు తన పాటల పోరాటాలతో పాలకుల వెన్నులో చలి పుట్టించిన తొలి ప్రజా వాగ్గేయ కారుడు – సాహిత్య సమర యోధుడు సుద్దాల హనమంతు అని రచయిత్రి మమత వివరించారు. కవి సుద్దాల కుటుంబం సాహిత్యానికే ధారపోసిన వంశము వారిదే. సుద్దాల జానకమ్మ హనుమంతు పేరున ఆయన కుమారుడైన డా. అశోక్‌తేజ 2010 సంవత్సరం నుండి ఇప్పటి వరకు ప్రతి యేట, ప్రతి కళాకారుడికి సుద్దాల అవార్డులనుబహూకరిస్తున్నారు.

రచయిత్రి మమత కూరెళ్ల
వనస్థలిపురం
9640500277

# ఉత్సాహంగా గ్రేస్ క్యాన్సర్ రన్




**మొదటిపేజీ తరువాయి...** అనంతరం విజేతలకు బహుమతులు అందజేసి మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే పరీక్షలు చేసి కట్టడి చేయవచ్చని అన్నారు.అంతకు ముందు ఎమ్మెల్యే గాంధీ,వీసీ సజ్జనార్,గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.చినబాబు సుంకవల్లిలు 10కే, 5కే, 2కే రన్‌లను జెండాలు ఊపి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు ఈ పరుగు నిర్వహించిన నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు. రోజూవారి జీవితం నుంచి ప్లాస్టిక్‌ను దూరం చేసినప్పుడే క్యాన్సర్‌ను నివారించవచ్చని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. క్యాన్సర్ చికిత్సకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు.

## ఈనెల 15వ తేదినుంచి దివ్య జ్యోతి ఆడియో–వీడియో శబరిమల మహా పాదయాత్ర కార్యక్రమం ప్రారంభం






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః దివ్యజ్యోతి ఆడియో వీడియో శబరిమల మహా పాదయాత్ర కార్యక్రమం ఈనెల 15వ తేదినుంచి నవంబరు,21వ తేదివరకు స్వర్గీయ డి. వేణుగోపాల్ గురుస్వామి ఆశీస్సులతో ఈ మహా యాత్రను నానక్‌రాంగూడలోని శ్రీ రంగనాథస్వామి దేవాలయంనుంచి ఈనెల 15వ తేదిన ఉదయం 7.00 గంటలకు ప్రారంభం అవుతుందని,ఈ కార్యక్రమం గురుస్వాములు ముత్యంరెడ్డి గురుస్వామి,పెట్రోల్ రాజు గురుస్వామిల ఆధ్వర్యంలో కొనసాగుతుందని, ఈ మహా పాదయాత్రలో పలువురు గురు స్వాములు ఇతర స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని ముత్యంరెడ్డి గురుస్వామి, పెట్రోల్ రాజు గురుస్వామిలు తెలిపారు. 38 రోజులపాటు కొనసాగే శబరిమల మహా పాదయాత్రలో ప్రతి రోజు పగలు,రాత్రి కల్పి 30 నుంచి 40 కిలో మీటర్లలోపు పాదయాత్రను చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు.

### ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



కొండాపూర్ ,మేజర్ న్యూస్ : నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎంతో మేలని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి డివిజన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లింగంపల్లి విలేజ్ బస్తీ దావఖానాలో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ లలిత దేవితో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు.సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పోలియో మహమ్మారిపై చిన్నారుల తల్లిదండ్రులకు వివరించారు. అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయడం ద్వారా పోలియో వ్యాధిని సంపూర్ణంగా నిర్మూలించి విజయం సాధించాలన్నారు. అంగవైకల్యాన్ని పూర్తిగా నివారించి, చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపుదా మన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాకేష్, డాక్టర్ ఉమా దీపిక, డాక్టర్ మొహమ్మద్ ఆవేజ్, హీన, డాక్టర్ సమీన, డాక్టర్ జ్యోత్స్న, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, %బూాఎణజ% ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, బాపు నగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, నర్సింహా, సైదులు యాదవ్, మహేష్, సాయి, రాకేష్, శరణ్, ముంతాజ్ బేగం, సరోజిని శ్యామల హాస్పిటల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డి కాలనీలో మారబోయిన రవి యాదవ్ పర్యటన




చందానగర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లిలోని పాపిరెడ్డి కాలనీలో గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్, శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకుడు మారబోయిన రవి యాదవ్ ఆదివారం మన బస్తీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, డ్రైనేజీ సరిగ్గా లేకపోవడంతో ప్రజల నివాసాల్లోకి మురుగు నీరు చేరుతుందని, రహదారులు సరిగ్గా లేవని, వీధి దీపాల సమస్య ఉందని అన్నారు.బ్లాక్ నం.6 లో చెత్త తీసుకెళ్లకపోవడంతో వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత శాఖలకు చెందిన అధికారులపై ఒత్తిడి తెచ్చి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో మల్లేష్ ముదిరాజ్, గడ్డం శ్రీనివాస్, సోమనాథ్, గంగాధర్ గౌడ్, శంకర్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, వడ్డె శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్, బాలరాజు, శ్రీశైలం యాదవ్, కె రాజు చారి, మున్నా, వెంకట్, నరసింహ, పద్మ, అనిత,నాగమణి కాలనీవాసులు పాల్గొన్నారు.

**పల్స్ పోలియో చుక్కలు తప్పని సరిగా వేయించాలి : సామాజిక కార్యకర్త చేపూరి శంకర్**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః పుట్టినప్పటి నుండి ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు తప్పక వేయించాలని మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ అన్నారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొని పోలియో వంటి వ్యాధి పూర్తిగా నిర్మూలన చెందాలంటే ప్రతి ఒక్క తల్లిదండ్రి బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. అనంతరం వైద్య సిబ్బందికి వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సేవకురాలు చేపూరి సునీత, వైద్య సిబ్బంది నాగమని, స్టాఫ్ ఆయిప్రియ, రజిత, విద్యార్థులు రేఖ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**రొండు చుక్కలు నిండు ప్రాణానికి,,,కార్యక్రమంలో పుటిపాటి రాజేశ్ కుమార్**



చార్మినార్, మేజర్ న్యూస్: ప్రతి 5 ఏళ్లలోపు చిన్నారికి తల్లిదండ్రులు పల్స్ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజం నిర్మించాలని బహదూర్ పురా కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ పులిపాటి రాజేశ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారంనాడు బహదూర్పురా నియోజకవర్గం దూద్ బౌలి శాంతి నికేతన్ హై స్కూల్ లో రొండు చుక్కలు నిండు ప్రాణానికి అనే నినాదం తో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలకు ఆయన పోలియో చుక్కలు వేశారు. అనంతరం భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా మార్చాలని అందులో భాగంగా తెలంగాణలో జరిగే పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సోఫా, ఖతీజా, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో మొక్కుబడిగా పల్స్ పోలియో : కార్పొరేటర్ శ్రవణ్



**పల్స్ పోలియో నిర్వహణపై నిర్లక్ష్యమేల...?**

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం పల్స్ పోలియో కార్యక్రమాన్ని కూడా సక్రమంగా నిర్వహించ లేని దుస్థితిలో ఉందని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ విమర్శించారు. ఆదివారం మల్కాజిగిరి డివిజన్ లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ మల్కాజిగి రిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని అధికా రులు తూతూ మంత్రంగా నిర్వహించి చేతు లు దులుపుకున్నారని దుయ్యబట్టారు. ప్రతి సారి నిర్వహించే బస్తిలలో పిహెచ్ సీ వర్కర్లు ఎవ్వరూ కనిపించక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురైయ్యారని తెలిపారు. ఉదా హరణకు ఓల్డ్ నేరేడ్ మెట్ బాలాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతీ సారి పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించేవారని ఈ సారి ఆ కేంద్రం ఏర్పాటు చేయలేదన్నారు. ఇదే విషయమై సంబంధిత అధికారులను అడుగగా వాలంటీర్స్ లేరని, అనేక మందికి రాష్ట్ర ప్రభుత్వం నెలలు తరబడి జీతాలు ఇవ్వట్లేదని అందుకే నిర్వహించట్లేదని సదరు పిహెచ్ సి అధికారులు తనకు సమాధానం ఇచ్చారని కార్పొరేటర్ శ్రవణ్ తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం బస్తి దావఖనలలో పని చేసే సిబ్బందికి సైతం జీతాలు నిలిపి వేయడంతో నడపలేకపోతున్నామని వారంటున్నారని కార్పొరేటర్ తెలిపారు. ఇదే విషయమై డీఎం హెచ్ ఓ ను సంప్రదించే ప్రయతం చేయగా అందుబాటులో లేరన్నారు. ఏరియా హాస్పిట ల్ లో సైతం చికిత్స కోసం వెళ్తే నిర్లక్షంగా జవాబు ఇచ్చి పంపించేస్తున్నారని, మల్కాజి గిరి హై లైట్స్ బార్ లో పని చేసే ప్రశాంత్ అనే యువకుడు వాపోయారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యం విషయం పట్ల నిర్లక్ష్యం చేయకుండా మెరుగైన వైద్య సేవలు అందజేయాలని కార్పొరేటర్ శ్రవణ్ కోరారు.

## పోలియో మహమ్మారి నివారణకు తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి : కార్పోరేటర్ బానోత్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :పుట్టిన నాటినుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించి భవిష్యత్తులో వారి కలలను సాకారం చేసుకున్నే విధంగా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ సుజాత నాయక్ తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా హస్తినాపురం డివిజన్ నందనవనం బస్తీ దావఖానలో పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలియో నివారణ కోసం ప్రతి ఒక్కరూ తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మమత, జనార్ధన్ ,నరసింహ ,గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థరైటిస్ - త్వరిత గుర్తింపు, జీవనశైలి మార్పులతో నియంత్రణ సాధ్యం : మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మోకాళ్లు, భుజాలు, మణికట్టులు వంటి కీళ్ల నొప్పులు వృద్ధాప్యానికి మాత్రమే పరిమితం కావు. ఆధునిక జీవనశైలిలో వ్యాయామం లోపం, అధిక బరువు, ఒత్తిడి కారణంగా యువతలో కూడా ఆర్థరైటిస్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. భారత్‌లోనే సుమారు 18 కోట్ల మందికి పైగా ఈ వ్యాధితో బాధపడుతున్నారని అంచనా. ఆర్థరైటిస్ అనేది కీళ్లలో వాపు, నొప్పి, గట్టిపడడం కలిగించే వ్యాధి. దీనిలో ముఖ్యంగా రెండు రకాలు ఉంటాయి ు ఆస్టియో ఆర్థరైటిస్, ఇది కీళ్ల కండరాలు దెబ్బతినడం వల్ల వస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఇది శరీర రోగనిరోధక వ్యవస్థ పొరపాటుగా కీళ్లను దాడి చేసే ఆటోఇమ్యూన్ వ్యాధి."తొలిదశలో గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే కీళ్ల దెబ్బతినడం నివారించవచ్చు. కీళ్ల నొప్పులు, వాపు, ఉదయం గట్టిపడడం వంటి లక్షణాలు రెండు వారాలకు మించి కొనసాగితే వైద్యుడిని సంప్రదించాలి," తగిన బరువును కాపాడుకోవడం, ప్రతిరోజూ తేలికపాటి వ్యాయామం చేయడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, స్వచ్ఛందంగా మందులు వాడకపోవడం వంటి జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధి నియంత్రణలో ఉంటుంది అని డా. కామిశెట్టి సతీష్ కుమార్ ఆర్థోపెడిక్ సర్జన్ మెడికవర్ హాస్పిటల్స్ తెలిపారు. ఆధునిక వైద్యపద్ధతులు కీళ్ల పునరుద్ధరణ శస్త్రచికిత్సలు ద్వారా ఆర్థరైటిస్ రోగులు కూడా సుఖమైన జీవితం గడపవచ్చు. తొలిదశలో గుర్తింపు, అవగాహన వల్ల జీవన నాణ్యత కాపాడడానికి అత్యంత కీలకం.



## పోలియో దినోత్సవం సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అక్టోబర్ 12 న రాష్ట్రవ్యాప్తంగా పోలియో దినోత్సవం భాగంగా శ్రీరామ్‌నగర్‌లో పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ..."ప్రతి సారి రెండు చుక్కలు %-% పోలియోపై నిరంతరంగా విజయమూ" అనే నినాదంతో ప్రతి తల్లి దండ్రి తమ చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, బస్తీ దవాఖానాలు, మరియు ప్రత్యేక బూత్‌లలో ఈ చుక్కలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ సభ్యులు, ఆరోగ్య సిబ్బంది మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెలలేని వైభోగం తిరుగులేని నమ్మకం - ఏకాధి సిల్వర్ జ్యువెలరీ

### ఏకాధి సిల్వర్ జ్యువెలరీ కొత్త షోరూమ్‌ని ప్రారంభించిన అనసూయా భరద్వాజ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ప్రముఖ నటి, యాంకర్ అనసూయా భరద్వాజ్ తో పాటు వేణు రాచకొండ, శివ చరణ్ వుప్పలంచి, స్వప్న డైరెక్టర్స్, ఏకాధి కలిసి ఆదివారం ఆర్ పి రోడ్ లో ఏకాధి సిల్వర్ జ్యువెలరీ షోరూమ్ ను ప్రారంభించారు. వెండి ఆభరణాల తయారీలో అగ్రగామిగా ఉంటూ చక్కదనం, వెండి హస్తకళలో తమ నైపుణ్యం చూపిస్తుంది. గ్రాండ్ ప్రారంభోత్సవ వేడుకలో నగల ప్రియులు మరియు నటి తో పాటు అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తన ప్రత్యేకమైన ఫ్యాషన్ సెన్స్‌కు పేరుగాంచిన అనసూయా, సాంప్రదాయ, పురాతన మరియు సమకాలీన డిజైన్‌లతో సహా ఏకాధి యొక్క విస్తృత శ్రేణి వెండి ఆభరణాల సేకరణలను చూసి ఆకట్టుకుంది. ఈ సందర్భంగా అనసూయా మాట్లాడుతూ వారసత్వం మరియు హస్తకళను ప్రోత్సహించే వాటిలో భాగం కావడం ఎల్లప్పుడూ సంతోషాన్నిస్తుంది. ఏకాధి సిల్వర్ జ్యువెలరీ సంప్రదాయం మరియు ఆధునిక డిజైన్‌ల యొక్క ఖచ్చితమైన సమ్మేళనాన్ని అందిస్తోంది, ఇది వెండి ఆభరణాల ప్రియులందరికీ వన్-స్టాప్ గమ్యస్థానంగా మారుతుంది." వెండిలో బంగారం లాగా విలాసవంతంగా రూపొందించబడడం లో ఏకాది ప్రత్యేకం అన్నారు. రాజమండ్రి, నిజామాబాద్, హైదరాబాద్ లోని తమ స్టోర్‌లు ఘనవిజయం సాధించిన తర్వాత, భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న లగ్జరీ వెండి ఆభరణాల బ్రాండ్ ఏకాధి తన నాలుగవ స్టోర్‌ను భీమవరంలో ప్రారంభించింది. ఈ మైలురాయిని మా కస్టమర్‌లతో పంచుకోవడం మరియు వారి వేడుకలకు ఆనందాన్ని జోడించే ఉత్తేజకరమైన లాంచ్ ఆఫర్‌లను పరిచయం చేయడం మాకు అపారమైన ఆనందాన్ని ఇస్తుంది. స్వప్నా డైరెక్టర్, ఏకాధి తెలిపారు. ఈ విస్తరణ ప్రతి పట్టణానికి ఏకాధిని చేరువ చేయాలనే మా లక్ష్యంలో భాగం, కాబట్టి కస్టమర్లు ఎక్కువ దూరం ప్రయాణించకుండానే అందమైన వెండి ఆభరణాలను పొందవచ్చు. దక్షిణ భారతదేశంలోని ప్రతి కుటుంబానికి చేరువ కావాలని మేము కోరుకుంటున్నాము అని శివ చరణ్ వుప్పలంచి, డైరెక్టర్, ఏకాధి తెలిపారు. ప్రత్యేకమైన లాంచ్ ఆఫర్లు అక్టోబర్ 12 నుంచి 22 వరకు : గ్రాండ్ ఓపెనింగ్‌ను జరుపుకోవడానికి, ఏకాధి మూడు పరిమిత-సమయ ప్రారంభ ఆఫర్‌లను అందిస్తోంది:?1,00,000 కొనుగోళ్లపై ?50,000 విలువైన మ్యాచింగ్ టాప్‌లతో డైమండ్ లాంటి నెక్లెస్ ?50,000 కొనుగోళ్లపై ?25,000 విలువైన అందమైన నెక్లెస్?25,000 కొనుగోళ్లపై ?12,500 విలువైన గుండు మాల ఉచితం గా అందిస్తున్నాము అన్నారు.



అవా కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ లక్కరాజు నిర్మల స్వగృహంలో పోలియో చుక్కల కేంద్రం పిల్లలకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించిన డాక్టర్ లక్కరాజు నిర్మల /ఆశా వర్కర్స్ పాల్గొ న్నారు.-ముషీరాబాద్ మేజర్ న్యూస్

# సమాచార హక్కు చట్టాన్ని పరిరక్షించుకోవాలి



రవీంద్ర భారతి , మేజర్ న్యూస్ 12 : సమాచార హక్కు చట్టాన్ని రక్షించుకొని అమలు చేసుకోవాల్సిన బాధ్యత పౌర సమాజానిదేనని సమాచార హక్కు చట్టం కమిషన్ చైర్మన్ పివి శ్రీనివాస్ అన్నారు. సమాచార చట్టం సాధన సమితి ఆధ్వర్యంలో సమాచార చట్టం ఆవిర్భవ దినోత్సవ వేడుకలు రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పివి శ్రీనివాస్, సమాచార హక్కు చట్టం కమిషనర్ భూపాల్ , మాజీ జడ్జి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది నేరెళ్ల మాల్యాద్రి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పివి శ్రీనివాస్ మాట్లాడుతూ.. అనేక మంది త్యాగాల ఫలితంగానే సమాచార హక్కు చట్టం ఏర్పడిందని తెలిపారు. సమాచార హక్కు చట్టం అమలులో అధికారులు పారదర్శకంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. తాము ప్రతి జిల్లాలకు వెళ్లి సమస్యలను పరిష్కరిస్తున్నామని వివరించారు. భూపాల్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయలేకపోవడం వల్ల దాదాపు 18 వేల కేసులు పెండింగ్ లో ఉన్నాయని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకొని సమాచార చట్టాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. నాలుగు నెలల కాలంలోనే అనేక జిల్లాలలో కమిషన్ పర్యటించి పెండింగ్ కేసులను పరిష్కరించామని వివరించారు. రిటైర్డ్ జడ్జ్ , సుప్రీంకోర్టు న్యాయవాది నేరెళ్ల మాల్యాద్రి మాట్లాడుతూ.. న్యాయవ్యవస్థలో ఉన్న లోపాలే సమాచార హక్కు చట్టంలో ఉన్నాయన్నారు. చట్టంలో మార్పులు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మాజీ సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. కొంతమంది ఉద్యోగులకు చట్టాలపై అవగాహన లేకపోవడం వల్ల సరైన సమాచారాన్ని అందించలేక పోవడం వల్ల ప్రజలకు చట్టాలపై నమ్మకం పోతుందన్నారు. చట్టాలలో సంస్కరణలు చేయాలన్నారు. కార్యక్రమంలో సినీనటుడు కిరణ్ కుమార్, సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షురాలు స్రవంతి , దిలీప్ రావు, గోపినాథ్, చింతల రాఘవేంద్ర, చింతల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి వేడుకల్లో పాల్గొన్న నాయకులు



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ గ్రామంలో కొనసాగుతున్న బొడ్రాయి వేడుకల్లో భాగంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ కాన్స్టెన్సీ ఇంచార్జ్ మధుయాష్కి గౌడ్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఆయన వెంట తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి సామ మహేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నాణ్యత, నమ్మకంతో మంచి వ్యాపారం

**శ్రీ మణికంఠ టిఫిన్ సెంటర్ ప్రారంభోత్సవంలో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్**




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః యువత ఉద్యోగాల కోసం వేచి చూడకుండా స్వయం ఉపాదితో ఉన్నతులుగా ఎదగాలని స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ అన్నారు. నాణ్యత నమ్మకంతో మంచి వ్యాపారం సాగుతుందని ఆ దిశగా వ్యాపారులు ముందుకు సాగాలన్నారు. వనస్థలిపురం డివిజన్ పరిధిలోని జహంగీర్ కాలనీ మెయిన్ రోడ్‌లో దేవేందర్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మణికంఠ టిఫిన్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సంజయ్‌కుమార్ ఆత్మీయ అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సంజయ్‌కుమార్‌ను శాలువాతో సత్కరించారు. హోటల్ నిర్వాహకులు శుచి, శుభ్రత పాటిస్తు వినియోగదారులకు నాణ్యమైన , పుష్టికరమైన ఆహార పదార్దాలను అందించి మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దేవేందర్‌తో పాటు నాయకులు సంతోష్‌కురుమ పాల్గొన్నారు.

## పోలియో చుక్కల వ్యాక్సినేషన్ కార్యక్రమం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఆదివారం రోజున ప్రభుత్వం నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమం సందర్భంగా సామాజిక సేవా సమితి వ్యవస్థాపకులు సికింద్రాబాద్ నియోజక వర్గం సీనియర్ నాయకుడు చందర్ ఆదివారం రోజున ప్రభుత్వ వైద్యుల సహకారంతో తన కార్యాలయంలో చిన్న పిల్లలకు పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించి చిన్నారులకు పోలియో చుక్కలను వేసారు.

## బొడ్రాయి వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యేలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ లోని దసరా గుడి ప్రాంగణంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. ఆదివారం ఉత్సవాల్లో మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా బొడ్రాయి పున ప్రతిష్ట కార్యక్రమం విజయవంతం చేసినందుకు అభినందించారు. కార్యక్రమంలో హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్ రెడ్డి, కొప్పుల విఠల్ రెడ్డి, జిట్టా రాజశేఖర్ రెడ్డి, సాగర్ రెడ్డి, సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్, మల్లీశ్వరి రెడ్డి, ఎక్కడి రఘువీర్ రెడ్డి, స్కైలాబ్, ఆనంద రమేష్, సాయి చంటి, బొడ్రాయి ఉత్సవం సమితి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**యువ సైకాలజిస్ట్ దుర్భాకుల మౌనిక**




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 12 :పిల్లలలో మానసిక సమస్యలు తలెత్తకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని యువ సైకాలజిస్ట్ దుర్భాకుల మౌనిక అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవంపురస్కరించుకుని మనో జాగృతి సంస్థ 13వ వార్షికోత్సవంసందర్భంగా మనోజాగృతి వ్యవస్థాపకురాలు డాక్టర్ గీత చల్లాగారి ఆధ్వర్యంలో యూనిసెంట్ స్కూల్ విద్యార్థులకు మానసిక ఆరోగ్య ప్రథమ చికిత్స కార్యక్రమాన్ని నిర్వహించారు. 101 మంది శిక్షణ పొందిన పీర్ కౌన్సిలర్స్, 101 మంది ప్రొఫెషనల్ కౌన్సిలర్స్ పర్యవేక్షణలో 101 మంది విద్యార్థులకు మానసిక సమస్యలపై ప్రథమ చికిత్స అందించారు. కార్యక్రమానికి యువ సైకాలజిస్ట్ దుర్భాకుల మౌనిక పాల్గొని మాట్లాడుతూ.. పిల్లల మానసిక ఒత్తిడిని తగ్గించడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చూడవచ్చున్నారు. పిల్లల మానసిక ఆరోగ్య ప్రథమ చికిత్స ప్రాముఖ్యతను వివరించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : నిరంతరం ప్రజా సమస్యల పరిష్కానికి కృషి చేస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు పలువురు కలిశారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ తమ ప్రాంతంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. శంభీపూర్ క్రిష్ణ సానుకూలంగా స్పందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానందల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

**-బిజెపి జాయింట్ కన్వీనర్ ఆకుల మహేష్ కుమార్**



అమీర్ పేట,మేజర్ న్యూస్:ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని బిజెపి సనత్ నగర్ నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ ఆకుల మహేష్ కుమార్ అన్నారు.బీకేగూడలోని భారతి నర్సింగ్ హోంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో ప్రత్యేక డ్రైవ్ కు పార్టీ నేతలతో కలిసి హాజరయ్యారు.పలువురు చిన్నారులకు దగ్గరుండి టీకాలను వేయించారు.అనంతరం మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వ హయాంలో పోలియో రహిత భారత్ సాకారమైందన్నారు.భవిష్యత్తులో కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత పోలియో టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని చిన్నారుల తల్లిదండ్రులను కోరారు.ఆయన వెంట బిజెపి సనత్ నగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సుధాకర్ ముదిరాజ్, ఇంటెలిక్చువల్ సెల్ జాయింట్ కన్వీనర్ శివప్రసాద్,మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి అశ్వినీ శ్రావణ్,అధికారులు స్వప్న,రేణుక తదితరులున్నారు.

## పరిసరాలు పరిశుభ్రతపై ప్రతి కాలనీలో చైతన్యం రావాలి : కార్పొరేటర్ ధర్పల్లి




కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్:ఎల్‌బీ నగర్ డివిజన్‌లోని కృష్ణానగర్ కాలనీ సభ్యులు ఆదివారం నిర్వహించిన పర్యావరణ శుభ్రతపై అవగాహన కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ దారిపల్లి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ చిన్నారులు "రోడ్లపై చెత్త వేయకండి, నీటిని వృథా చేయకండి, వాహనాలను రోడ్డు మధ్యలో పార్క్ చేయకండి, మన కాలనీని మనం శుభ్రంగా ఉంచుకుందాం" వంటి నినాదాలతో ప్లే కార్డులు తయారు చేసి కాలనీ అంతటా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ధర్పల్లి చిన్నారులు, కాలనీ సభ్యులు చేసిన ఈ ప్రయత్నాన్ని అభినందిస్తూ ం "ఇలాంటి కార్యక్రమాలు ప్రతి కాలనీలో జరిగితేనే మన పరిసరాలు పరిశుభ్రంగా, ఆరోగ్యంగా మారుతాయి. కృష్ణానగర్ కాలనీ చూపిన మార్గం ప్రతి కాలనీకి ఆదర్శంగా నిలవాలి" అని పేర్కొన్నారు. కార్య క్రమంలో కాలనీ సభ్యులు, చిన్నారులు, మహిళలు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### రెండు పోలియో చుక్కలు నిండు జీవితానికి భరోసా : వినోద్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఏదేళ్ళ లోపే రెండు పోలియో చుక్కలు వేయిస్తే మీ చిన్నారి నిండు జీవితానికి భరోసా లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ అన్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ మైనంపల్లి హన్మంతరావు ఆదేశాలు మేరకు ఆదివారం ఆయన మౌలాలి డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో శిబిరాలను సందర్శించి పలువురు చిన్నారులకు పల్స్ పోలియో డ్రాప్స్ వేశారు. ఈ సందర్భంగా వినోద్ యాదవ్ మాట్లాడుతూ.. అప్పుడే పుట్టిన బిడ్డనుండి 5 సంవత్సరాలు వయస్సున్న పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రుల బాధ్యత అన్నారు. పోలియో నివారణకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుం టున్న చర్యలకు సహకరించాల్సిన బాధ్యత ప్రజలు అందరిపై ఉం దన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చందూ, షేక్ జాన్ బీ , పీహెచ్ సీ వైద్య సిబ్బంది,ఆర్ పీలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## ఈనాటి ధ్యేయాలు ఆనాటి గేయాలు పుస్తకావిష్కరణ



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 12 : ప్రముఖ రచయిత పివి మనోహర్ రావు రచించిన ఈనాటి ధ్యేయాలు ఆనాటి గేయాలు పుస్తకావిష్కరణ సభ పివిఎం ఫౌండేషన్, సర్వార్థ సంక్షేమ సమితి సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి , తెలంగాణ ప్రభుత్వం పూర్వ సలహాదారుడు డాక్టర్ కెవి రమణ చారి పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పివి మనోహర్ రావు సందేశత్మకమైన విషయాలను పుస్తక రూపంలో తెలియజేశారని పేర్కొన్నారు. సమాజంలో మారుతున్న స్థితిగతులను వివరించారని తెలిపారు. యువతకు పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని పుస్తకాలను రచించాలని ఆకాంక్షించారు. సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య వెల్దండ నిత్యానందరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్లోబల్ పీవీ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు పివి ప్రభాకర్ రావు, ఆచార్య పి. గౌరీ శంకర్, ఓరియంటల్ ఫ్యాకల్టీ డాక్టర్ బి. జయ రాములు, ఆధ్యాత్మికవేత్త బంగారయ్య శర్మ, మానస ఆర్ట్స్ థియేటర్ వ్యవస్థాపక కార్యదర్శి ఉమ్మడి సింగ్ రాఘవరావు (రఘు శ్రీ) , సర్వార్థ సంక్షేమ సమితి అధ్యక్షుడు పీవీ మదన్ మోహన్, పివి రాజమోహన్, వ్యాఖ్యాత గాంధీ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## బండ్లగూడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన స్టేట్ హెల్త్ డైరెక్టర్ రవీంద్ర నాయక్




సిటీబ్యూరో ,మేజర్‌న్యూస్ః పల్స్ పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆదివారం బండ్లగూడ జాగిర్‌లోగల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. లలితాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్టేట్ హెల్త్ డైరెక్టర్ రవీంద్ర నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి,లాంఛనంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి, చిన్నారులకు చుక్కల మందు వేశారు. ఈ సందర్భంగా హెల్త్ డైరెక్టర్ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 290 జిల్లాల్లో ,తెలంగాణ రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లోగల హైదరాబాద్,రంగారెడ్డి,మేడ్చల్,సంగారెడ్డి,హనుమకొండ జిల్లాల్లో పోలియో నిర్మూలన ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. రంగారెడ్డి జిల్లాలో 4,20,911 మంది 0నుంచి 5సంవత్సరాలలోపు పిల్లల లక్ష్యంగా సాగిన కార్యక్రమం ఎంతో విజయవంతం అయిందన్నారు. రంగారెడ్డి జిల్లాలో పట్ట ప్రాంతంలో 422 కేంద్రాలు,గ్రామీణ ప్రాంతంలో 1129 పోలియో చుక్కల కేంద్రంలో ఏర్పాటు చేసి,కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. 155 మంది రూట్ సూపర్‌వైజర్లు, 6,204 మంది బూత్ టీమ్ మెంబర్లను ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,స్థానిక సంస్థల అధికారులు పాల్గొనడం జరిగిందన్నారు. బస్‌స్టాండ్‌లలో,మెట్రో స్టేషన్లలో,ఏయిర్ పోర్టులో అనేక కూడళ్ళలో ఈ పోలియో చుక్కల కేంద్రంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొబైల్ టీమ్‌లు ఏర్పాటుచేసి,భవన నిర్మాణ ప్రాంతంలో,ఇటుక భట్టీల ప్రాంతంలోకూడ చిన్నారులకు పోలియో చుక్కల కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.

## 14న స్వరఝరి ...!! ః భువనరాధా



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : స్వరఝరి భువన భాస్కర సంగీత సాహిత్యసేవాసమితి ఆధ్వర్యంలో 100వ కార్యక్రమాన్ని వార్షికోత్సవ వేడుకను నిర్వహిస్తున్నారు. వ్యవస్థాపకులు డాక్టర్ . భువన రాధా ఈ సందర్భంగా సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నారు.త్యాగరాయగానసభ, తెలుగు విశ్వవిద్యాలయం, సారస్వత పరిషత్, ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ ..ఇలా పలు వేదికలపై ఈ వేడుకలను తరచూ ఈ సంస్థ నిర్వహిస్తుందని 14న రవీంద్రభారతిలో ఈ నూరవ వేడుకను నిర్వహిస్తున్నామని డా.భువన రాధా చిక్కడపల్లిలో ఓ ప్రకటనలో తెలిపారు. పాటలతో పాటు నృత్యవేడుక ఉంటుందని తెలిపారు. .మంత్రి జూపల్లి కృష్ణారావు, అంజనీ కుమారి(సమాజసేవకురాలు), సినీటీవీ ప్రముఖులు, రెండు తెలుగు రాష్ట్రాల నుండి గాయనీ గాయకులు పాల్గొంటున్నారు. అమృతవల్లి ,కుటుంబరావు ఈ వివరాలను తెలిపారు.

## సురభి హైస్కూల్లో పల్స్‌పోలియో!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః గాంధీనగర్ డివిజన్ సురభి హైస్కూల్లో ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్‌తో పాటు బీఆర్‌ఎస్‌నేతలు ముఠాజయసింహ, స్థానిక డివిజన్ ప్రసిడెంట్ రాకేష్ కుమార్, కార్యదర్శి పోతుల శ్రీకాంత్, ముఠానరేష్, ఆనంద్, కుమారస్వామి బొంతు కిరణ్, రాంచందర్ తదతరులు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పల్స్‌పోలియో తప్పనిసరి అని పేరెంట్స్ జాగ్రత్త వహించి పిల్లలకు పోలియో నివారణ చుక్కలు వేయించాలని సూచించారు.

## పోలియో రహిత సమాజ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి : కాంగ్రెస్ బ్లాక్ ప్రెసిడెంట్ వెంకటేష్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పోలియో రహిత సమాజ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం అవిరళ కృషి చేస్తుందని ఆ పార్టీ మల్కాజిగిరి బి బ్లాక్ ప్రెసిడెంట్ వెంకటేష్ యాదవ్ అన్నారు. ఆదివారం గౌతంనగర్ 141 డివిజన్ మిర్జాలగూడ లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో శిబిరాన్ని ఆయన సందర్శించి పలువురు చిన్నారులకు పల్స్ పోలియో డ్రాప్స్ వేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డనుండి 5 సంవత్సరాలు నిండిన పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించ డం తల్లి దండ్రుల బాధ్యత అన్నారు. పోలి యో నివారణకు ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారాన్ని అందజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విజయ వినాయక టెంపుల్ చైర్మన్ సిరిగిరి రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పివి సత్యనారాయణ, శ్రీకాంత్ యాదవ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడం మీ బాధ్యత : బీఆర్ ఎస్ నేత మండలి చిన్నాయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఐదేళ్ల లోపే చిన్నారులకు పోలియో చుక్కలు మందు వేయించాలని బీఆర్ ఎస్ నేత మండలి చిన్నాయాదవ్ అన్నారు. ఆదివారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బీజేఆర్ నగర్ బస్తి దవాఖానాను ఆయన సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణలో ఆయన చిన్నారులకు పోలి యో చుక్కలు వేసి ఈ కార్యక్రమాన్ని లాంఛ నంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలి చిన్నాయాదవ్ మాట్లాడుతూ..మీ చిన్నారులు అంగవైకల్యం బారిన పడకుండా ఉండాలంటే చిన్నప్పుడే వారికి పోలియో చుక్కలు మందు వేయించడం తల్లిదండ్రులు గా అది మీ బాధ్యత అన్నారు. ఈ కార్యక్ర మంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కే. నవీన్ కుమార్ యాదవ్, జంగరాజు, సుఖష్, మేరు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రధాన మంత్రి మోదీని కలిసిన రామ్ చరణ్

### ఆర్చరీ ప్రీమియర్ లీగ్ విజయాన్ని సెలబ్రేట్ చేసుకున్న రామ్ చరణ్, అనిల్ కామినేని ఏపీఎల్ ప్రతినిధులు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఆర్చరీ ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) చైర్మన్ అనిల్ కామినేని, ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు విరేందర్ సచ్దేవా కలిసి ఈ రోజు న్యూఢిల్లీలో భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ సందర్భంగా, ఏపీఎల్ తొలి సీజన్ విజయవంతంగా పూర్తయిన సందర్భంగా, ప్రతినిధులు ప్రధాన మంత్రికి ఒక సింబాలిక్ బౌ ని అందజేశారు. అనిల్ కామినేని నేతృత్వంలో ప్రారంభమైన ఈ ఆర్చరీ ప్రీమియర్ లీగ్ భారతీయ ప్రాచీన క్రీడ అయిన విలువిద్యను (ఆర్చరీ ) తిరిగి దేశవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి తెచ్చే లక్ష్యంతో సాగుతోంది. ప్రపంచ స్థాయి శిక్షణ, పోటీ వేదికలు, అంతర్జాతీయ గుర్తింపు ..ఈ మూడు మార్గాల ద్వారా భారత విలువిద్యాకారులకు అవకాశాలను అందించడం ఏపీఎల్ ప్రధాన లక్ష్యం. ఈ సందర్భంగా రామ్ చరణ్ మాట్లాడుతూ.. మన ప్రధాన మంత్రిని కలవడం ఎంతో గౌరవంగా అనిపించింది. ఆర్చరీ ప్రీమియర్ లీగ్ వెనుక ఉన్న విజన్‌ను పంచుకోవడం గర్వంగా ఉంది. విలువిద్య మన సాంస్కృతిక వారసత్వంలో ఒక ముఖ్యమైన భాగం. ఏపిఎల్ ద్వారా దీన్ని తిరిగి ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందేలా చేయాలన్నది మా ఆశయం. భారతదేశంలో అద్భుతమైన ప్రతిభ ఉంది, ఈ వేదిక వాళ్లను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో సహాయపడుతుంది. ఈ భేటీకి రామ్ చరణ్‌తో పాటు ఆయన భార్య ఉపాసన కామినేని కొనిదెల కూడా హాజరయ్యారు. ఆమె రామ్ చరణ్ తల్లిదండ్రులు చిరంజీవి, సురేఖ తరపున ప్రధాన మంత్రికి బాలాజీ విగ్రహం, సంప్రదాయ పూజా కిట్ ని బహూకరించారు.

## మార్కండేయ ఫౌండేషన్ సేవలు గొప్పవి !



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃఓ ప్రభుత్వ పాఠశాలకు కార్పొరేట్ స్కూల్ హంగులు కల్పించారు ఓ స్వచ్ఛంధసంస్థ! ప్రభుత్వాలే నిర్లక్ష్యం వహిస్తూ పాఠశాలకు మౌలిక వసతుల కల్పనను నిర్లక్ష్యం చేస్తున్న తరుణంలో మార్కండేయ ఫౌండేషన్ సహృదయతో ముందుకు వ చ్చి సామాజిక బాధ్యతను చాటుకోవడం గొప్ప విషయం! జిల్లాపరిషత్ హైస్కూల్ కు మార్కండేయ ఫౌండేషన్ సకల సౌకర్యాలుకల్పించి బాలలు చదువుకునే మంచి వాతావ రణాన్ని సృష్టించారు.పాఠశాలలో (మూసాపేట)మార్కండేయ ఫౌండేషన్ 12 టాయిలెట్స్‌ను నిర్మించారు.మంజీరా మంచి నీటి సౌకర్యాన్ని ఏర్పాటుచేసారు. క్లాస్ రూం తలుపులకు రంగులు వేయించారు.లేడీస్ టాయిలెట్స్ నిర్మించారు. డ్రైనీజీ వ్యవస్థను బాగు చేయించారు. మజీద్,స్కూల్ ప్రాంగణంలో నీటి లీకేజీని అరికట్టారు. మంచి నీటి సౌకర్యం కల్పించారు.లైబ్రరీలో విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగింది.పాఠశాలకు మౌలికసౌకర్యాలు కల్పించారు. పాఠశాల (మూసాపేట) అభివృద్ధికి ఎంతో సేవలు అందించిన మార్కండేయ ఫౌండేషన్‌ను పాఠశాల ఉపాధ్యాయబృందం, విద్యార్థులు అభినందించారు. కృతజ్ఞతలు తెలిపారు.ఎవరి స్వార్థం వారు చూసుకునే ఈ రోజుల్లో ప్రభుత్వ పాఠశాల కోసం చదువుకునే పేద పిల్లల కోసం మార్కండేయ ఫౌండేషన్ ముందుకు రావడం చారిత్రాత్మకం!!

## సౌత్ జోన్ క్రాకర్స్ లైసెన్స్ దుకాణాదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన జోన్ అదనపు డి.సి.పి. మహ్మద్ మాజీద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃరాబోవు దీపావళి పండుగను పురస్కరించుకుని శనివారం సౌత్ జోన్ తరపున ఛత్రినాక డివిజన్ కార్యాలయంలో తాత్కలిక క్రాకర్స్ లైసెన్స్‌దారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జోన్ అదనపు డి.సి.పి. మహ్మద్ మాజీద్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా తాత్కలిక క్రాకర్స్ దుకాణాదారులు తప్పని సరిగ్గా భద్రతా ప్రమాణాలను పాటించి, అగ్ని ప్రమాదాలు చోటుచేసుకోకుండా పూర్తి దృష్టిని కేంద్రీకరించాలని ఆయన సూచించారు. లైసెన్స్‌దారులు క్రాకర్స్ దుకాణాలపట్ల ఏమాత్రం నిర్లక్ష్యంగా వహించిన వారిమీద కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ఛత్రినాక డివిజన్ ఏ.సి.పి.సిహెచ్. చంద్రశేఖర్,ఛత్రినాక ఇన్‌స్పెక్టర్‌తోపాటు జోన్ పరిధిలోగల అన్ని పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు, ఎస్.ఐ.లు తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ వెస్ట్ జోన్ క్రాకర్స్ లైసెన్స్ దుకాణాదారులతో ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాబోవు దీపావళి పండుగను పురస్కరించుకుని శనివారం సౌత్ వెస్ట్ జోన్ ఆధ్వర్యంలో కార్వాన్ రింగ్‌రోడ్డులోని మహబూబ్ ఫ్రైడ్ ఫంక్షన్ హాల్‌లో క్రాకర్స్ తాత్కలిక లైసెన్స్‌దారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాత్కలిక క్రాకర్స్ లైసన్స్ దుకాణాదారులందరు తప్పని సరిగ్గా బల్దియా,ఫైర్ శాఖల అధికారులనుంచి ఎన్.ఓ.సి.,పాత లైసెన్స్ పత్రాలను తప్పకుండా జతపర్చాలని,ఏమాత్రం పత్రాలు సరిగ్గా లేకపోతే,దరఖాస్తులను తిరస్కరించడం జరుగుతుందన్నారు. దీపావళి పండుగ సందర్భంగా తాత్కలిక క్రాకర్స్ దుకాణాదారులు తప్పని సరిగ్గా భద్రతా ప్రమాణాలను పాటించి, అగ్ని ప్రమాదాలు చోటుచేసుకోకుండా పూర్తి దృష్టిని కేంద్రీకరించాలని ఆయన సూచించారు. లైసెన్స్‌దారులు క్రాకర్స్ దుకాణాలవద్ద పూర్తి స్థాయిలో భద్రతా నిబంధనలను పాటించాలని, ఏమాత్రం నిర్లక్ష్యంగా వహించిన వారిమీద కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జోన్ పరిధిలోని డివిజన్ల ఏ.సి.పి.లు,పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు,ఎస్.ఐ.లు,క్రాకర్స్ దరఖాస్తుదారులు,తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
13 అక్టోబర్ 2025

## ఐజెడ్ ఎం స్కూల్‌లో పల్స్ పోలియోకు మంచి స్పందన : షకీల్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి యుపీహెచ్ సీ ఆధ్వర్యంలో ఆదివారం ఐజెడ్ ఎం స్కూల్ లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాలు మేరకు కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ మైనారిటీ నేత షకీల్ పల్స్ పోలియో శిబిరాన్ని సందర్శించారు. పీహెచ్ సీ సిబ్బందితో కలిసి పలువురు చిన్నారులకు ఆయన పల్స్ పోలి యో డ్రాప్స్ వేశారు. ఈ సందర్భంగా షకీల్ మాట్లాడుతూ పల్స్ పోలియో నివారణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు, ప్రతి ఒక్కరూ సహకరించి తమ చిన్నారులకు రెండు పల్స్ పోలియో చుక్కలు మందు వేయించాలని కోరారు. ఐజెడ్ ఎంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానికుల నుంచి మంచి స్పందన లభించిందని ఆయన అన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక గ్యార్వి షరీఫ్ ఉత్సవం

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : మత సామరస్యానికి ప్రతీక గ్యార్వి షరీఫ్ ఉత్సవమని .. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలిం గంపల్లి డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ లో జరిగిన గ్యార్వి షరీఫ్ ముబారక్ ఉత్సవంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మత సామరస్యానికి ప్రతీక గ్యార్వి షరీఫ్ ఉత్సవమని, అందరూ సామరస్యంగా జరుపుకునే వేడుక అని అన్నారు. ఎంతో పవిత్రంగా కొలిచే గ్యార్వి షరీఫ్ ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో, శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. ప్రతి సంవత్సరం ఇలాగే గ్యార్వి షరీఫ్ పండుగను జరుపుకోవాలని సూచించారు. ఎల్లవేళలా మీ వెన్నంటే ఉండి అన్ని రకాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ని ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గఫర్, సీనియర్ నాయకులు యాదా గౌడ్, రామ్ మోహన్ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపినగర్ బస్తీ అధ్యక్షుడు గోపాల్ యాదవ్, %బూాంఎణజ% ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, ఖాదర్ ఖాన్, తాహెర్, అజీజ్, షాదిక్, మహబూబ్, అలీం, ఖలీల్, అలీ, రజాక్, మీర్ అలీ, నర్సింహా, సైదులు, సత్యనారాయణ, దస్తగిరి, జగదీశ్, నాందేవ్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## విశ్వానికి తల్లి - శ్రీ ఆయుర్ దేవి పుస్తకావిష్కరణ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శ్రీ కామాక్షి బ్రాహ్మణ సంఘం, మహిళా విభాగ ముఖ్య కార్యదర్శి డా. మారేపల్లి భువనేశ్వరి రచించిన "విశ్వానికి తల్లి – శ్రీ ఆయుర్ దేవి" పుస్తకావిష్కరణ ఘనంగా జరిగింది. ఆదివారం స్థానిక రాజీవనగర్ లోని పూజితా కమ్యూనిటీ హాలులో జరిగిన సంఘ సర్వసభ్య సమావేశంలో ఈ పుస్తకాన్ని ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా మారేపల్లి భువనేశ్వరి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త, జి ఆర్ కె మూర్తి, హైకోర్టు న్యాయవాది చక్రవర్తి, ఎన్ వి ఎల్ నర్సింహారావు, వేదం నరేష్, డా.సాయి చంద్ర, డా. చైతన్య, డా. సుధ, పారుపూడి పార్వతి ప్రభృతులు ప్రసంగించారు. అనంతరం రచయిత్రి భువనేశ్వరి ప్రసంగిస్తూ తాను రచించిన గ్రంధాలకు విశేషంగా ఆదరించినందుకు, సన్మానించిన సంఘ పెద్దలకు ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రముఖులు రామవరపు సుధాకర్, ఎన్ వి ఎల్ నర్సింహారావు, కరుణాకర్, మాణిక్యాలరావు, వెంకట రమణి, కళ్యాణి, కుమారి, జయశ్రీ, జయలక్ష్మి, కులకర్ణి రామారావు, రాఘవేంద్ర రావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సంఘ 2025-27 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

## రెండు పోలియో చుక్కలతో చిన్నారుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం : కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్, మేజర్ న్యూస్ : రెండు పోలియో చుక్కలతో చిన్నారుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దామని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. ఆదివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని జయప్రకాశ్ నారాయణ నగర్ కాలనీలోనీ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన "పల్స్ పోలియో" కార్యక్రమంలో స్థానిక నాయకులు కాలనీ వాసులతో కలసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. అప్పుడే పుట్టిన పసిబిడ్డ నుంచి ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తల్లిదండ్రులు తప్పక వేయించాలని, పిల్లలకు పోలియో డ్రాప్స్ వేయటం వల్ల అంగవైకల్యం రాకుండా కాపాడవచ్చు అని, పోలియో రహిత సమాజమే లక్ష్యంగా నేడు పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని, ఈ యొక్క అవకాశాన్ని డివిజన్లోని ప్రతి ఒక్క తల్లిదండ్రులు 5ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మోహన్ రావు, శివ ముదిరాజ్, మహేశ్వర్ రెడ్డి, బసవేశ్వర్ రావు, ఆషా వర్కర్ సుజాత, సపోర్టింగ్ స్టాప్స్ అక్తర్ బేగం, సతీష్, ఈశ్వర్, వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్కల్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న రవికుమార్ యాదవ్



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ఒరిస్సా ప్రజలు జరుపుకునే ఉత్కల్ ఉత్సవాలు ఆదివారం మియాపూర్ డివిజన్ ప్రగతి ఎన్క్లేవ్ పార్కులో ఉత్కల్ సేవా సంఘ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 6 వ వార్షికోత్సవ ఉత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి ఇంచార్జి రవికుమార్ యాదవ్ పాల్గొని కార్యక్రమాన్ని జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు.ముందుగా వారికి రవికుమార్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వార్షికోత్సవానికి తనను ఆహ్వానించినందుకు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కమిటీ సభ్యులు చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. ఒరిస్సా ప్రాంతం నుండి వచ్చి శేరిలింగంపల్లి ప్రాంతంలో స్థిరపడి అనేక వృత్తులు చేస్తూ జీవనోపాధి పొందుతున్న వారికి బీజేపీ పార్టీ తరపున ఎల్లప్పుడూ సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. రాబోయే రోజుల్లో మీ మద్దతు భారతీయ జనతా పార్టీకి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు నాగుల గౌడ్, మాణిక్ రావు,రాధాకృష్ణ యాదవ్ మహేష్ యాదవ్, లక్ష్మణ్ ముదిరాజ్, శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్, గోపి,వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌గౌడ్‌ను కలిసిన గౌడ, శెట్టిబలిజ సోదరులు



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గంలో శెట్టిబలి, గౌడ సంఘం సోదరులు ఆదివారం తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) లోకల్ అడ్వైజర్ కమిటీ మెంబర్‌గా, హిమాయత్‌నగర్ ఎల్‌ఎసి చైర్మన్, తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇన్‌చార్జి నేమూరి శంకర్‌గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వంశీ ప్రసాద్‌గౌడ్, యాంద్ర సింహాద్రి గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంప్రదాయంగా నిర్వహించే కార్తీకమాస వనభోజన కార్యక్రమం ఈసారి కూడా మరింత వైభవంగా జరపాలని సంకల్పించామని, అందులో భాగంగా నేమూరి శంకర్‌గౌడ్‌ను ప్రత్యేక అతిథిగా ఆహ్వానించినట్లు వారు తెలిపారు. శంకర్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ, శెట్టిబలిజ సంఘం సభ్యుల పట్ల కృతజ్ఞత వ్యక్తం చేస్తూ ఇలాంటి సాంప్రదాయ కార్యక్రమాలు మన సమాజ సంబంధాలను మరింత బలపరుస్తాయని, మీరు చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని శంకర్‌గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు యాంద్ర సింహాద్రి, జనరల్ సెక్రటరీ గూడాల సూర్యప్రకాశ్ ఉపాధ్యక్షులు వంశీ ప్రసాద్ గౌడ్, వేణు గోపాల కృష్ణ, చప్పడి శ్రీనివాస్, హరికృష్ణ, నాగులు గౌడ్, నానాజీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : వివిధ ప్రాంతాల్లో ఆదివారం జరిగిన పలు శుభకార్యలకు, వివాహ వేడుకలు, నిశ్చితార్థ వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### జిహెచ్ఎంసి పార్కును సందర్శించిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్



కొంపల్లి మేజర్ న్యూస్ : దుబాయ్ గేట్ వైష్ణమాత టెంపుల్ వైశ్య బ్యాంక్ ఎంప్లాయిస్ హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీలో జిహెచ్ఎంసి పార్క్ డెవలప్మెంట్ కొరకు కాలనీవాసుల ఆహ్వానం మేరకు ఓల్డ్ బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ జిహెచ్ఎంసి పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్క్ లో కావలసిన సౌకర్యాలు, ఓపెన్ జిమ్, సీసీ కెమెరాస్, ఎలక్ట్రికల్ పోల్స్, స్ట్రీట్ లైట్ లను త్వరలోనే ఏర్పాటు చేయిస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ఎజాజ్ భాయ్, సీనియర్ నాయకులు మైపాల్ రెడ్డి, దామోదర్ వర్మ, అశోక్, కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ రాజశేఖర్, ట్రెజరర్ లక్ష్మణ్, సెక్రెటరీ ప్రభాకర్, జీవీ రమణ, జాయింట్ సెక్రెటరీ మెంబర్స్ రమా, జ్యోతి, మధుసూదన్, ప్రేమ్ కుమార్, రామకృష్ణ, కిష్టయ్య చౌదరి కాలనీవాసులు పాల్గొన్నారు.

## నెహ్రూ పార్కులో వెలగని విద్యుత్ దీపాలు



అమీర్ పేట,మేజర్ న్యూస్:సనత్ నగర్ డివిజన్ లోని నెహ్రూ పార్కులో విద్యుత్ దీపాలు వెలగడం లేదు.సాయంత్రం వేళల్లో చిన్నారులు చీకటిలో ఆడుకుంటూ ఉండగా, పెద్దలు చీకటిలోనే ఆటవిడుపుకు వస్తున్నారు.నడకకు వచ్చేవారు కూడా ఇబ్బంది పడుతున్నట్లు చెబుతున్నారు.విద్యుత్ దీపాలను పునరుద్ధరించి పార్కులో ఎప్పటిలాగానే సాయంత్రం వేళ వెలుగులు వచ్చేలా చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## వెంకటగిరిలో కాంగ్రెస్ బాకీ కార్డ్ పంపిణీ



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: 11 న జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గులాబీ జెండా ఎగు రవే యడం ఖాయమని డివి జన్ డివిజన్ ఇంచార్జి, అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ గారు అన్నారు. ఆదివారం యూసఫ్ గూడ డివిజన్ లోని వెంకటగిరి వాటర్ ట్యాంక్ ఏరియాలో జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ గారు, వారి కుమారుడు వాత్సల్య నాథ్ లతో కలిసి దుకాణాలు, ఇంటింటికి "కాంగ్రెస్ బాకీ కార్డు" లను అందజేశారు. ఉప ఎన్నికల్లో అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన అధైర్య పడకుండా కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మాగంటి గోపీనాథ్ లేని స్థానాన్ని వారి సతీమణి మాగంటి సునీత ని గెలిపించుకుని వారిలో చూద్దామని, కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్పొరేషన్ మాజీ చైర్మన్లు వాసుదేవా రెడ్డి, సతీష్ రెడ్డి, శుభప్రద్ పటేల్, రాకేష్ రెడ్డి, యూసఫ్ గూడ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, బోధన మాజీ ఎమ్మెల్యే షకీల్ గారి సతీమణి అయేషా, డివిజన్ అధ్యక్షులు నీలం సంతోష్ ముదిరాజ్, సత్యనారాయణ, బసవరాజు, చిన్నా, ఫహీం, స్థానిక నాయకులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సమాచార హక్కు చట్టం 20వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




సోమాజిగూడ/మేజర్ న్యూస్: సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం 20 వ ఆవిర్భావ దినోత్సవం ను హైదరాబాద్లో ఘనంగా నిర్వహించారు. ఆదివారం హైదరాబాద్లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా.జీ.చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో జవాబుదారీ తనం పారదర్శకత కోసం సమాచార హక్కు చట్టం ను యుపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిందని చెప్పారు. పౌరులకు మెరుగైన సేవలు అందించేందుకు తెచ్చిన ఈ చట్టం ద్వారా సమాచారం సులువుగా తెలుసుకోవచ్చని వివరించారు.ఎంతో విలువైన ఈ సమాచార హక్కు చట్టం ను మంచి కోసం వినియోగించుకోవాలని సూచించారు. సమాచార హక్కు చట్టంపై 2009 నుంచి విస్తృతంగా అవగాహన అల్పిస్తున్న సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా.బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ ను అభినందించారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ మాజీ ఛైర్మెన్ డా. జీ. చంద్రయ్య మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అనేది పాలనలో జవాబుదారీ తనం కోసం తెచ్చిన చట్టం అని వివరించారు. ఎవ్వరైనా ఈ చట్టం ద్వారా సమాచారం అడిగే హక్కు ఉందని స్పష్టం చేశారు. సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత పౌరులపై ఉందని తెలిపారు. సమాచారహక్కు చట్టం పై గత 16 సంవత్సరాలుగా డా.కేశవులు ముదిరాజ్ చేస్తున్న కృషిని అభినందించారు. మరో అతిథి ప్రొ.కోదండరాం మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పౌరులకోసం తెచ్చిన మంచి చట్టం అని తెలిపారు. సమాచార హక్కు చట్టం పై, ఎన్నికలపై ఎలక్షన్ వాచ్ కమిటీ ద్వారా ప్రచారం చేసి ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఎస్ హెచ్ పీ ఎస్, వారి సభ్యులు చేస్తున్న కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ అభినందనలు తెలిపారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ మాట్లాడుతూ యూపీఏ ప్రభుత్వం 2005 లో సమాచార హక్కు చట్టం తెచ్చిందన్నారు. ఈ చట్టం ఎంతో కీలకమైందని తెలిపారు. సమాచార హక్కు చట్టం పై అవగాహన కల్పించేందుకు 2009 లో సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీని స్థాపించినట్లు చెప్పారు. ఈ చట్టం పై గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు వివిధ సందర్భాలలో అవగాహన సదస్సులు, ర్యాలీలు, సదస్సులు నిర్వహించినట్లు చెప్పారు. ఎన్నికలలో అక్రమాలు నిరోధించేందుకు, ఓటింగ్ శాతం పెంచేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవం నాడు ప్రత్యేకంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమాచార హక్కు చట్టం తో పాటు పలు సామాజిక అంశాలపై చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వాలు, అధికారులు సమాచార హక్కు చట్టం అమలులో చిత్తశుద్ధితో వ్యవహరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టం కమిషనర్ లను పూర్తి స్థాయిలో నియమించాలని కోరారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం పుస్తకాలను, కరపత్రాన్ని అతిథులు ఆవిష్కరించారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ 2024 - 2025 వార్షిక నివేదికను సమాచార హక్కు పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి చదివి వినిపించారు. కళాకారులు ఆట పాట లతో ధూమ్ ధాం తో సదస్సు ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో జలసాధన సమితి జాతీయ అధ్యక్షులు దుష్యర్ల సత్యనారాయణ, విశ్రాంత ఐఏఎస్ అధికారి లక్ష్మీ కాంతం, కామినేని హాస్పిటల్ ప్రిన్సిపల్ డా.రంగారావు, తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివయ్య ముదిరాజ్, ఎస్ హెచ్ పీ ఎస్ కోశాధికారి రేఖా రజని, సభ్యులు మేఖల శ్రీవారి, ఎరుకల నరహరి, మెట్టు మధు, కలువాల హరికృష్ణ, మెడి యాదయ్య, పగిడిమర్రి బ్రహ్మాచారి, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అజారుద్దీన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: రాష్ట్రంలో ఎన్నికల వేళ, జూబ్లీహిల్స్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టికెట్ పొందిన నవీన్ యాదవ్, భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, మాజీ ఎంపీ, తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ ఆజరుద్దీన్ ని బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా, టికెట్ లభించిన సందర్భంగా ఆశీర్వాదాలు పొందిన నవీన్ యాదవ్, పార్టీ బలోపేతం కోసం తన పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. ఆజరుద్దీన్ నవీన్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజల నమ్మకాన్ని గెలుచుకునేలా నిబద్ధతతో పని చేయాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పల్స్ పోలియో డ్రాప్స్ వేయించడం తప్పనిసరి : కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : అంగవైకల్యం బారి నుంచి తప్పించుకోవాలంటే తల్లిదండ్రులు మీ చిన్నారులకు చిన్నప్పుడే పల్స్ పోలియో డ్రాప్స్ వేయించడం తప్పనిసరి అని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. ఆదివారం జాతీయ పల్స్ పోలియో దినో త్సవాన్ని పురస్కరించుకొని ఆమె గౌతంనగర్ డివిజన్ పరిధి లోని పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు చుక్కల మందును వేశారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ మాట్లాడు తూ పల్స్ పోలియో చుక్కలను అర్హులైన ప్రతి చిన్నారికి తప్పకుండా వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, బైరు అనిల్, కిట్టు, సూర్యప్రకాష్,లక్ష్మణ్ చారి,వాసు, దత్తు, ఏకలవ్యనగర్ పట్టణ ఆరోగ్యకేంద్రం వైద్యురాలు డాక్టర్ రాధా, కావలి శ్రీని వాస్, నరహరి, వాసు, అశోక్, రాజా, మల్లేష్, సుధాకర్, సిద్ధులు, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు

# పల్స్ పోలియోకు విశేష స్పందన



కూకట్ పల్లి మేజర్ న్యూస్: పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా కూకట్ పల్లి మండలం కూకట్ పల్లి ఆరోగ్య ఉప కేంద్రం లో,పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి, డాక్టర్ నస్రన్ సూపర్వైజర్ పాపమ్మ, ఏఎన్ఎం రోజా,ఆరోగ్య సిబ్బంది. ఈ సందర్భంగా పల్స్ పోలియోలో పాల్గొన్న సిబ్బందికి భోజన ఏర్పాట్లు పిడికిటి గోపాల్ చౌదరి ఏర్పాటు చేశారు.

# పోలియోను ఐక్యంగా పారదోలుదాం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పోలియో రహిత సమాజమే లక్ష్యంగా చిన్నారులకు పోలియో చుక్కలను వేయించాలని డాక్టర్ మనోజ్ రెడ్డి అన్నారు. ఆదివారం పలువురు చిన్నారులకు ఆయన స్వయంగా పోలియో చుక్కలు వేశారు. దేశవ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమంలో అందరం ఐక్యంగా పాలుపంచుకొని పోలియో భారీ నుంచి ఎ˜ ని ఎి ల్ల ల న ం రక్షించుకోవాలని కోరారు. ఐదు సంవత్సరము లోపు పిల్లలకు తల్లులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పేర్కొన్నారు.

# పల్స్ పోలియో!



ముషీరాబాద్ మేజర్ : న్యూస్గాంధీనగర్ డివిజన్ లోని జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ హాజరై పసి పిల్లలకు పోలియో టీకాలు వేశారు.కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ శ్రీ ఎ.వినయ్ కుమార్ గారు,బిజెపి నాయకులు శ్రీకాంత్, జ్ఞానేశ్వర్, ప్రశాంత్ మరియు నర్సు కృపా రాణి, అంగన్వాడి టీచర్ నరసమ్మ, ఆశావర్కర్లు దుర్గా, భవాని, ఆయా మాణిక్యమ్మ పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బరిలో సోషలిస్టు పార్టీ అభ్యర్థి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అవినీతి నిర్మూలన, ప్రజా సేవే లక్ష్యంగా సోషలిస్ట్ పార్టీ( ఇండియా) రాష్ట్ర అధ్యక్షురాలు రచ్చ సుభద్రారెడ్డి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బరిలో నిలుస్తున్నట్లుగా ఆ పార్టీ నేతలు ప్రకటించారు. ఆదివారం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేష్, పాట మహేష్, రాజశ్రీ ,ఎండి పాషా, నరసింహ, సిద్ధార్థ, పవన్ లతో కలిసి రాష్ట్ర అధ్యక్షురాలు రచ్చ సుభద్రారెడ్డి హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో విలేకరులతో మాట్లాడారు. తమ పార్టీ రాష్ట్ర కమిటీ నేతల తీర్మానం మేరకు తాను జూబ్లీహిల్స్ ఎన్నికల బరిలో నిలుస్తున్నట్లుగా తెలిపారు. తనకు ఈ ఎన్నిక ఆరవధిగా తెలిపారు. తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమకారునిగా, రచయిత్రి, విద్యావంతురాలైన తాను పేద ప్రజల కోసం పోటీ చేస్తున్నట్లుగా చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగం వదులుకొని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సోషలిస్టు పార్టీ (ఇండియా) తరపున ప్రజల ముందుకు వస్తున్నానని అన్నారు. చట్టసభల్లో మహిళల ప్రాధాన్యం తగ్గుతున్న నేటి తరుణంలో, వారి గొంతుకు గా అసెంబ్లీలో తాను నిలబడతానని వెల్లడించారు. తన గెలుపు కోసం పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి పార్టీ జెండాను జూబ్లీహిల్స్ గడ్డపై ఎగరవేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## యారోన్ వాలి బాత్ 2.0' ప్రచారకర్తగా కార్తీక్ ఆర్యన్




హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : హౌస్ ఆఫ్ మెక్‌డోవెల్స్ సోడా 'ఫస్ట్స్ ఇన్ ఫ్రెండ్‌షిప్' వేడుక భాగంగా 'యారోన్ వాలి బాత్ 2.0' ప్రచారకర్తగా కార్తీక్ ఆర్యన్ ను ని య ం వి ం ం చి న ట ్ల డియాజియో ఇండియా వైస్ ప్రెసిడెంట్, మార్కెటింగ్ పోర్ట్‌ఫోలియో హెడ్ వరుణ్ కూరిచ్, సాచి అండ్ సాచి ఇండియా చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ కార్తీక్ స్మేతాసెక్ లు ఆదివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఇందులో భాగంగా హౌస్ ఆఫ్ మెక్‌డోవెల్స్ సోడా, పబ్లిసిస్ గ్రూప్ ఇండియా టీమ్ స్పిరిట్ భాగస్వా మ్యంతో యారీని వేడుక చేసుకునే తన ప్రధాన తాత్వికత పొడిగింపు అయిన 'యారోన్ వాలి బాత్ 2.0' ను ఆవిష్కరించినట్లు పేర్కొన్నారు. 'కరో కుచ్ పెహ్లీ బార్ జబ్ సాత్ హోన్ యార్' అనే టైటిల్ తో ఈ ప్రచారం సాగుతుందని పేర్కొన్నారు.

## పంజాగుట్ట దుర్గనగర్‌లో ఘనంగా సుదర్శన హోమం





ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : నగరం లోని పంజా గుట్ట దుర్గ నగర్ కాల నీలోని శ్రీ కళ్యాణ వెంక టేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం సుదర్శన్ శ్రీ మహాలక్ష్మీనరసింహ స్వామి సుదర్శన హోమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి ఆలయ ప్రాంగణం భక్తజనాలతో కిక్కిరిసిపోయింది. ప్రధాన అర్చకులు శ్రీనివాస గౌతం ఆధ్వర్యంలో అర్చకబృందం వేద మంత్రోచ్చారణలతో హోమాన్ని నిర్వహించి స్వామి, అమ్మవార్లకు మహాభిషేకాలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.హోమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి అనుగ్రహాన్ని పొందారు. ఈ కార్యక్రమానికి శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ట్రస్ట్ సభ్యులు, పరిమతి వెంకటేశ్వర్లు పాల్గొని కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. భక్తుల సేవకే ఆలయ కార్యకలాపాలన్నీ అంకితం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# జూబ్లీ హిల్స్‌లో మరో మారు గులాబీ జెండా ఎగర వేద్దాం: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ గెలుపే లక్ష్యంగా అందరూ కృషి చేయాలని మల్కాజిగిరి ఎమ్మె ల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. జూబ్లీ హిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల లో భాగంగా ఆదివారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ ను ఎమ్మె ల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజిగిరి నియో జకవర్గం కార్పొరేటర్ లు, మాజీ కార్పొ రేటర్ లు, బీఆర్ఎస్ నాయకులతో తరలి వెళ్లి తమ మద్దతు తెలిపారు. ఈ సమావేశం లో శ్రీనగర్ కాలనీ 8 బూత్ ల ఇన్ ఛార్జీగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బూత్ నంబర్లు 303 నుండి 310 వరకు ఇన్ ఛార్జ్ గా అక్కడ ఉన్న బూత్ ఇంచార్జీలతో ప్రత్యేకంగా సమావేశమై, పార్టీ అభ్యర్థి గెలు పు కోసం ప్రణాళికలను వివరించారు. పార్టీ శ్రేణులు ప్రతి ఓటరును కలిసి బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు ఇచ్చేలా కృషి చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో మల్కాజిగిరి నియోజకవర్గం కార్పొరేట ర్లు మేకల సునీతరాముయాదవ్, చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్, సీని యర్ నాయకులు బద్దం పరుశురాంరెడ్డి, జేఏ సీ వెంకన్న, మేకల రాముయాదవ్, అమీను ద్దీన్, మండలి చిన్నాయాదవ్, మహమ్మద్ ఉస్మాన్, వంశీ ముదిరాజ్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, తోట నరేందర్ రెడ్డి, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్,వాసగోని శ్రీనివాస్ గౌడ్, మధు సూదన్ రెడ్డి, హేమంత్ పటేల్, సంపత్ యా దవ్, బైరు అనిల్, నర్సింగ్ రావు,శివగౌడ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ బాల్ పోటీల్లో.... మరోసారి సత్తాచాటిన తిరుమలగిరి గౌతమ్ మోడల్ స్కూల్

## జిల్లా స్థాయి అండర్ 17లో రెండో స్థానం




హైదరాబాద్, మేజర్‌న్యూస్: తిరుమలగిరి గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులు మరోసారి తమ సత్తా చాటుకున్నారు. ఈ నెల 10 వ తేదీన జరిగిన 69యస్.జిఎఫ్ డిస్ట్రిక్ లెవెల్ ఇంటర్ స్కూల్ ఫుట్‌బాల్ పోటీలలో అండర్ 17 బాలురకి నిర్వహించిన
పోటీలలో తిరుమలగిరి గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులు రెండవ స్థానంలో గెలుపొందారు. వివరాల్లోకి వెళితే తిరుమలగిరి గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులు శ్రీ విద్యాలయ స్కూల్, ఆర్చిడ్స్ స్కూల్, ఫోకస్ స్కూల్, జిబిహెచ్ యస్(కులుసుంపుర) స్కూల్ ను ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. ఫైనల్ ఫుట్ బాల్ మ్యాచ్‌లో భవన్స్ స్కూల్‌తో తలపడి రెండవస్థానంలో గెలుపొందారనిఆ స్కూల్ ప్రిన్సిపాల్ కల్పన ఆనందం వ్యక్తం చేశారు. అంతే కాకుండా స్టేట్ లెవెల్ లోని ఫుట్ బాల్ మ్యాచ్ గౌతమ్ మోడల్ స్కూల్ నుండి 1.సాయి దక్ష్ (10వతరగతి)2. హర్ష (9వ తరగతి, 3. ఉదయ్ కుమార్ (10వతరగతి) 4. హాశ్వంత్ (8వ తరగతి) సెలెక్ట్ అయ్యారు. ఈ విజయానికికారణమైన జి పి.టి అభిషేక్ సారుని కల్పన అభినందించారు. గౌతమ్ మోడల్ స్కూల్ అంటే కేవలం చదువు, మార్కులు మాత్రమే కాదని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తుందిని కల్పనా మరొక సారి గుర్తుచేశారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌గా సజ్జ అజయ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గా సజ్జ అజయ్ నియమితులైన సందర్భంగా కెపిహెచ్బి కాలనీ 114 డివిజన్ టీడీపీ నాయకులు రమ్య గ్రౌండ్ వద్ద శ్రీ సజ్జ అజయ్ ని శాలువాలతో ఘనంగా సన్మానించి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో కట్టా నరసింగరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ సత్తార్, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, యంపరాల సాంబశివరావు, కొల్లూరి శ్రీనివాస్, జాస్తి రమాదేవి, ముప్పాళ్ల సాంబశివరావు, కుర్రా గౌరీశంకర్, గుణుపూరి కామేశ్వరరావు, గోనెల దొరబాబు, వడ్లమూడి శ్రీనివాసరావు, బండారుపల్లి శ్రీనివాసరావు, పవన్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు చుక్కలు జీవితానికి ఒక మెట్టు

## పోలియో చుక్కలు వేయించండి – పోలియో మహమ్మారి నుండి పిల్లలను కాపాడండి –బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్: బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ పాఠశాల, ఎస్‌కెడినగర్ డిపిఎస్ స్కూల్, టీచర్స్ కాలనీ వినాయక మండపంలో ఏర్పాటు చేసిన పోలీయో చుక్కల పంపిణీ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ రెండు చుక్కలు జీవితానికి ఒక మెట్టు అని, 0–5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించాలన్నారు. పిల్లలను పోలియో మహమ్మారి నుంచి కాపాడుకోవడానికి భవిష్యత్తులో వారు ఆరోగ్యంగా ఉండడానికి తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ బిడ్డలకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్‌లు మౌనిక, అక్సాపాల్, టీచర్స్ కాలనీ ఫేస్ – 2 అధ్యక్షులు శివ, బిజెపి నాయకులు జైపాల్‌రెడ్డి, మహేష్‌గౌడ్, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

## బీజేపీ మేడ్చల్‌జిల్లా సెక్రటరీ పులిగోల్ల శ్రీనివాస్ యాదవ్





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : చిన్నారుల బంగారు భవిష్యత్తుకై తల్లిదండ్రులు పల్స్ పోలియోచుక్కలు తప్పక వేయించాలని బీజేపీ నాయకులు మేడ్చల్‌జిల్లా సెక్రటరీ పులిగోల్ల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ వివేకానంద నగర్ కమ్యూనిటీహాల్‌లో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కార్యక్రమంలో ఆయన హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు ప్రతి ఒక్కరికీ తప్పకుండా పోలియో చుక్కలు వేయించి వారి బంగారు భవిష్యత్తుకు నాంది పలకాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విభాగ అధికారులు, అంగన్వాడీ సిబ్బంది, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# చిన్నారుల బంగారు భవిష్యత్తుకై పల్స్ పోలియోచుక్కలు

## కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : చిన్నారుల బంగారు భవిష్యత్తుకై తల్లిదండ్రులు పల్స్ పోలియోచుక్కలు తప్పక వేయించాలని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ అన్నారు. ఆదివారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో, శివాజీనగర్ అంగన్వాడి కేంద్రంలో పల్స్‌పోలియో కార్యక్రమంలో ఆమె పాల్గొని చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 0 నుంచి 5 సంవత్సరాల పిల్లల బంగారు భవిష్యత్తుకై తల్లిదండ్రులు పల్స్ పోలియోచుక్కలు తప్పక వేయించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విభాగ అధికారులు, అంగన్వాడీ సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు జాహిద్ షరీఫ్ బాబా, బొల్లు శ్రీనివాసరావు, కళ్యాణ్‌నాయక్, విజయ్ గౌడ్, బాలయ్య, నవీన్, సునీత, ఇందిరా, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలియో రహిత సమాజం నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని, చుట్టుపక్కల బంధువులు, మిత్రులు అందరికీ ఈ కార్యక్రమం గురించి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, రాజిరెడ్డి, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, జగదీష్ యాదవ్, రుద్ర యాదగిరి నేత, విజయ్ భాస్కర్ రెడ్డి, డాక్టర్లు, సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పోలియో రహిత సమాజమే మన ధ్యేయం కావాలి : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : పోలియో రహిత సమాజమే మన ధ్యేయం కావాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఆదివారం హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ గాంధీ మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు , పోలియో చుక్కలు చిన్నారుల ఆరోగ్యకర బావిష్యత్తుకిచ్చే భరోసా అని,తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి చిన్నారుల జీవితాల్లో వెలుగును నింపాలని అన్నారు. పోలియో వ్యాధి నివారణ కార్యక్రమం లో భాగంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష, నాయకులు కావూరి అనిల్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి సేవచేయడంలో రాందేవ్ రావు హాస్పిటల్ మరో ముందడుగు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్:ప్రపంచ మేనోపాస్ దినోత్సవ సందర్భంగా రాందేవ్రావు హాస్పిటల్ నందు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు ఉచిత మేనోపాస్ మెగా క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపు ను నేషన్స్ బెనిఫిట్స్ వారు స్పాన్సర్ చేసారు.
విజయ పత్తికొండ ( హెచ్ఆర్ వైస్ ప్రెసిడెంట్, నేషన్ బెనిఫిట్స్ )పాల్గొన్నారు.
ఈ క్యాంపు ను లక్ష్మి కమలాకర్ ప్రారంభించడం జరిగింది.
ఈ క్యాంపు డాక్టర్. ఛాయా దేవి (హెచ్ ఓ డి, ఓ బి సి) ఆధ్వర్యంలో జరిగింది.
విజయ పత్తికొండ గారు మాట్లాడుతూ తల్లి ఆరోగ్యం గా ఉంటే, కుటుంబం మరియు సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. డాక్టర్ ఛాయా దేవి మాట్లాడుతూ నేషన్స్ బెనిఫిట్స్ వారికీ ధన్యవాదములు తెలిపారు.
మరో ముఖ్య అతిథి రోజా రంగా రావు మాట్లాడుతూ ఉమెన్ ఎంపవర్మెంట్ కోసం గా హాస్పిటల్ చేస్తున్న సేవలు కొనియాడారు. హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ గారు మాట్లాడుతూ సమాజం ఆరోగ్యం గా ఉండాలంటే ప్రతి స్త్రీ మేనోపాస్ గురించి అవగాహన మరియు క్యాంపు నిర్వహించాలని అన్నారు. నేషన్స్ బెనిఫిట్స్ వారు రాందేవ్రావు ఆసుపత్రి కి 5,00,000 విరాళం గా అందించడం జరిగింది. ఈ క్యాంపు లో %ఖీతీఉవఅ౦% అఫ్ రాందేవ్ ఐటీ ప్రొఫెషన్ నేలపాలి రాజేంద్ర ప్రసాద్ పాల్గొని యోగ మరియు ఫిజిఒథెరపీ విభాగాన్ని ప్రారంభించారు.
ఈ క్యాంపు ను 200 మందికి ఉపయోగించుకున్నారు. ముగింపు కార్యక్రమం లో ప్రముఖ వ్యాపారావేత్త సతీమణి సుజాత సూర్య రాజు గారు పాల్గొని మేనోపాస్ మీద అవగాహనా సమాజానికి, స్త్రీలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం అని అన్నారు. ఇలాంటి కార్యక్రమం చేసినందుకు తన సంతోషాన్ని వ్యక్తపరిచారు.
ఈ కార్యక్రమం లో కుముదీని దేవి స్కూల్ అండ్ కాలేజ్ అఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ అర్చన మొరే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఛాయా దేవి (హెచ్ ఓ డి ఓ బి సి) రిటైర్డ్ ప్రొఫెసర్ గాంధీ మెడికల్ కాలేజ్ డాక్టర్. ప్రమోదిని డాక్టర్ మంజుల, డాక్టర్ సుప్రియ, డాక్టర్. ధనలక్ష్మి, డాక్టర్ రాజేష్, డాక్టర్ లక్ష్మి కమలాకర్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం చైతన్యం కావాలి

### సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి పిలుపు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :కేంద్ర ప్రభుత్వం శ్రామిక వర్గాన్ని విస్మరించి వారి శ్రమను దోచి బడా కుబేరులకు అప్పచెప్పే ప్రయత్నంలో భాగంగానే చట్టాలలో తీసుకువస్తున్న మార్పులు అని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి తెలియజేశారు. ఆదివారం హిమాయత్ నగర్ లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ తరపున సిపిఐ జాతీయ కార్యదర్శిగా ఎన్నికైనటువంటి పల్లా వెంకటరెడ్డి కి సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిత్యం కార్మికులు తమ హక్కుల సాధనకై ఉద్యమిస్తూనే ఉన్నప్పటికీ అధికారంలో ఉన్నటువంటి పార్టీలు వారి రోదనలను వినటం లేదని చెప్పారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మిక వర్గాన్ని చైతన్యపరిచి పోరాట కార్యక్రమాల్లో రూపొందించడం ద్వారానే కేంద్ర ప్రభుత్వం చేస్తున్న శ్రమ ద్రోపిడిని అరికట్టడానికి వీలవుతుందని వారు వివరించారు.ఏఐటియుసి చేసే అన్ని పోరాటాలలో కార్మిక వర్గ పార్టీ అయినటువంటి సిపిఐ పార్టీ తరపున పూర్తి సంఘీభావం తెలియజేస్తామని వారు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజ్ ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ, ఉపాధ్యక్షులు ఏసురత్నం, కార్యదర్శులు బి వెంకటేశం, ఎస్ విలాస్ సింగ్, నరసింహారావు ,పల్లా దేవేందర్ రెడ్డి, ఓరుగంటి యాదయ్య, వై భూమయ్య, మేకల శ్రీనివాస్, ఎండి ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాంబియయంట్ డెవలపర్స్ గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్ - 8వ ఎడిషన్ ఘన విజయం

### ఏ 30,000 మందికి పైగా ప్రత్యక్షంగా - 1.5 లక్షల మందికి పైగా వర్చువల్‌గా పాల్గొనడం విశేషం

సోమాజిగూడ/మేజర్ న్యూస్:గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం జరిగిన క్యాంబియయంట్ డెవలపర్స్ గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్ 8వ ఎడిషన్ విజయవంతమైందనీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 30,000 మందికి పైగా ప్రత్యక్షంగా పాల్గొనగా, మరో 1.5 లక్షల మంది 130 దేశాల నుండి వర్చువల్‌గా పాల్గొన్నారు. క్యాన్సర్‌పై అవగాహన కల్పించడం, ముందస్తు గుర్తింపుతో ప్రాణాలను రక్షించడం ఈ రన్ ప్రధాన లక్ష్యం అని అన్నారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఐటీ మంత్రి దామోదర రాజనర్సింహ శ్రీధర్ బాబు, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, క్రీడల మంత్రి వకాటి శ్రీహరి, ముఖ్యమంత్రికి సలహాదారు వేమ నరేందర్, తెలంగాణ క్రీడా సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి, సినీ నటుడు ఆదివి శేష్, హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్, సైబరాబాద్ సీపీ అవినాశ్ మోహంతి, షేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,"డాక్టర్ చిన్నబాబు సుంకవల్లి గారి దూరదృష్టితో మొదలైన ఈ ఉద్యమం నేడు 130 దేశాలను చేరుకుంది. ఇది ఒక వ్యక్తి ప్రయత్నం కాదు, ప్రపంచ స్థాయి అవగాహన ఉద్యమంగా మారింది. యువత ప్రతిరోజూ కనీసం ఐదు నిమిషాలు సమయం కేటాయించి, మొబైల్ ద్వారా క్యాన్సర్‌పై అవగాహన కల్పించాలి" అని పిలుపునిచ్చారు.గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మరియు ప్రసిద్ధ అంకాలజిస్ట్ డాక్టర్ చిన్నబాబు సుంకవల్లిని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఆయన ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఇప్పటి వరకు 130 దేశాల్లో 1.4 కోట్ల మందికి వైద్య, అవగాహన సేవలు అందించింది. భవిష్యత్తులో లక్షమంది ప్రజలకు మొబైల్ స్క్రీనింగ్ సేవలు అందించాలనే లక్ష్యంతో సంస్థ ముందుకు సాగుతోందన్నారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, "క్యాన్సర్ కేసులు పెరుగుతున్న వేళ, ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించి తన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి" అన్నారు.వేమ నరేందర్ మాట్లాడుతూ, "గ్రామీణ,




గిరిజన ప్రాంతాల్లో మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి" అన్నారు. వకాటి శ్రీహరి మాట్లాడుతూ, "క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తిస్తే పూర్తి నయం చేయవచ్చు. ఈ సందేశాన్ని యువత ప్రతి ఇంటికి తీసుకెళ్లాలి" అన్నారు. శివసేన రెడ్డి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని యువతకు పిలుపునిచ్చారు.సినీ ప్రముఖుల ప్రదర్శనసినీ నటుడు ఆదవి శేష్ మాట్లాడుతూ,"ఇంత అద్భుతమైన ఈవెంట్‌లో పాల్గొనడం గర్వకారణం. డాక్టర్ చిన్నబాబు గారి ఆహ్వానం మేరకు ఈసారి వచ్చాను, ఇకపై ఆహ్వానం లేకుండానే వస్తా" అన్నారు.గాయకుడు రమణ గోగుల "గోదావరి గట్టు మీద" పాటతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.విజేతలుజి10%ఖ% రన్ విభాగంలో మహిళా విజేతలు %-% రాజేశ్వరి, సునీత, ఉమా కాగా, పురుషుల విభాగంలో ఈశ్వర్, అనూజ్ యాదవ్, మనోజ్ విజేతలుగా నిలిచారు.

## మ్యాటర్ నుంచి ఈ దీపావళికి "22వ శతాబ్దపు స్మార్ట్ ఓనర్‌షిప్ ప్లాన్స్"




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో ముందంజలో ఉన్న మ్యాటర్ ఈ దీపావళికి "22వ శతాబ్దపు స్మార్ట్ ఓనర్షిప్ ప్లాన్స్"ను ప్రకటించింది. ఇవి ఎలక్ట్రిక్ బైక్ కొనుగోలును మరింత సులభం, స్మార్ట్, అందుబాటులో ఉండేలా చేయడానికి రూపుదిద్దుకున్నాయి. లైఫ్‌టైమ్ బ్యాటరీ వారంటీ కలిగిన ఏరా బైక్ ఇప్పటికే వినియోగదారులలో మంచి ఆదరణ పొందింది. ఇప్పుడు మ్యాటర్ వాహనం ధర మరియు బ్యాటరీ వినియోగ ఖర్చును వేరు చేసి, కొత్త చెల్లింపు విధానాలను అందిస్తోంది. దీంతో ఎలక్ట్రిక్ వాహనాలు భవిష్యత్తు రవాణా మార్గాలే కాకుండా తెలివైన, ఆర్థికంగా లాభదాయకమైన ఎంపికగా నిలుస్తున్నాయి. ఏరా 5000 బైక్‌ను "ప్రొడక్ట్ యాజ్ ఎ సర్వీస్" పథకంలో కేవలం 1.29 లక్షలకు సొంతం చేసుకోవచ్చు, బ్యాటరీ వినియోగానికి కిలోమీటరుకు 1.16 మాత్రమే చెల్లించాలి. మరోవైపు "బై నౌ, పే ఫ్లెక్సి లేటర్" పథకంలో కార్డ్ లేదా యూపీఐ ద్వారా సులభ చెల్లింపులు, ఆకర్షణీయమైన క్యాష్‌బ్యాక్‌లు, నో కాస్ట్ ఈఎంఐలు లభ్యమవుతాయి. లైఫ్‌టైమ్ బ్యాటరీ వారంటీ, భవిష్యత్తు మోడళ్లకు ఎక్స్చేంజ్ సౌకర్యం, మ్యాటర్ చార్జ్ హబ్‌లలో ఛార్జింగ్ సదుపాయం వంటి ప్రత్యేకతలతో ఈ ప్లాన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. మ్యాటర్ గ్రూప్ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ మోహల్ లాల్‌భాయ్ మాట్లాడుతూ "ఏరా 5000 మరియు మా 22వ శతాబ్దపు ప్లాన్స్‌తో ఎలక్ట్రిక్ వాహనాలు పర్యావరణానికే కాకుండా ఖర్చుల పరంగా కూడా తెలివైన ఎంపికగా నిలుస్తాయి. వాహనం ధర, బ్యాటరీ వినియోగాన్ని వేరు చేయడం ద్వారా వినియోగదారులు తమ అవసరాలకు అనుగుణంగా చెల్లింపులు చేసుకోవచ్చు. ఎలక్ట్రిక్ వాహనాలు ఇక భవిష్యత్తు కాదు ఇవే వర్తమానం" అని తెలిపారు.

# భారత యువతను వేధిస్తున్న ఆటో ఇమ్యూన్ వ్యాధులు - కానీ ఆశ ఇంకా సజీవమే

### - వరల్డ్ ఆర్థరైటిస్ డే సందర్భంగా అవగాహన, ముందస్తు నిర్ధారణపై వైద్యుల పిలుపు

### - డా. రామినేని నాగ తేజస్విని, కన్సల్టెంట్ రుమటాలజిస్ట్, క్లినికల్ ఇమ్యూనాలజిస్ట్, అపోలో హాస్పిటల్స్,



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భారత యువతలో ఆటో ఇమ్యూన్ వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంయుక్త నొప్పులు, అవయవాల నష్టం, వృత్తి జీవితం లో అంతరాయం కలిగించే ఈ వ్యాధులు, సరైన సమయంలో గుర్తించి చికిత్స చేస్తే పూర్తిగా నియంత్రణలో ఉంచవచ్చని నిపుణులు చెబుతున్నారు.
ప్రతి సంవత్సరం అక్టోబర్ 12న జరుపుకునే వరల్డ్ ఆర్థరైటిస్ డే సందర్భంగా ఈ ఏడాది థీమ్ ు " (మీ కలలను సాధించండి) ు వ్యాధితో పోరాడుతూ కూడా సాధ్యమైన జీవితాన్ని గడపొచ్చని సందేశం ఇస్తోంది.
యువతలో పెరుగుతున్న ఆర్థరైటిస్ కేసులు: రుమటాయిడ్ ఆర్థరైటిస్ , లూపస్, స్క్లీరోడెర్మా, స్పాండిలోఆర్థరైటిస్, జ్యువెనైల్ ఐడియోపాథిక్ ఆర్థరైటిస్ వంటి ఆటో ఇమ్యూన్ వ్యాధులు ఇప్పుడు 20 నుండి 40 ఏళ్ల మధ్య వయసు గల వారిలో, ముఖ్యంగా మహిళల్లో, ఎక్కువగా కనిపిస్తున్నాయి. శరీర రక్షణ వ్యవస్థ తప్పుగా స్వంత కణాలపైనే దాడి చేసే ఈ వ్యాధులు కేవలం సంయుక్త నొప్పులు మాత్రమే కాకుండా ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, చర్మం, రక్తనాళాలను కూడా ప్రభావితం చేస్తాయి.
అధ్యయనాల ప్రకారం భారతదేశంలో సుమారు 0.5 శాతం మంది పెద్దల్లో ఆర్ ఏ ఉంది. 1990 నుండి 2021 వరకు కేసుల సంఖ్య, దివ్యాంగత రేటు రెండూ పెరుగుతున్నట్లు గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజ్ స్టడీ చెబుతోంది.
ముందస్తు నిర్ధారణతో జీవితం మారుతుంది: "చాలా మంది రోగులు నెలలతరబడి నొప్పులు భరించి చివర్లో వస్తారు. అప్పటికి సంయుక్త నష్టం లేదా అవయవ దెబ్బతినే స్థితి వస్తుందని డా. రామినేని నాగ తేజస్విని చెప్పారు."సరళమైన రక్త పరీక్షలు, క్లినికల్ పరిశీలనతో ఆటో ఇమ్యూన్ వ్యాధులను త్వరగా గుర్తించవచ్చు. మొదటి నెలల్లోనే చికిత్స ప్రారంభిస్తే వికలాంగతను పూర్తిగా నివారించవచ్చు," అని ఆమె తెలిపారు. ఆమె పేర్కొన్నదేమిటంటే ు ఈ వ్యాధుల ప్రధాన అడ్డంకి విలంబిత నిర్ధారణ. జ్వరం, అలసట వంటి సాధారణ లక్షణాల్లా కనిపించడం వలన చాలా మంది నిర్లక్ష్యం చేస్తారని చెప్పారు.
జాగ్రత్తగా గమనించాల్సిన సంకేతాలు: నాలుగు వారాలకు మించిన సంయుక్త నొప్పులు, వాపు, చర్మ దద్దుర్లు, నోటి పుండ్లు, అలసట, జుట్టు ఊడిపోవడం, గర్భస్రావాలు పునరావృతమవడం ు ఇవన్నీ ఆటో ఇమ్యూన్ వ్యాధుల సూచనలు కావొచ్చని వైద్యులు హెచ్చరిస్తున్నారు.
ఆర్థిక, సామాజిక భారమూ ఎక్కువే: "ఆర్థరైటిస్‌తో బాధపడే యువకులు ఉద్యోగాలు, విద్య రెండింటినీ కొనసాగించడం కష్టమవుతుంది. కుటుంబాలు ఆర్థిక, మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటాయి," అని డా. తేజస్విని అన్నారు."దీర్ఘకాలిక ఔషధాలపై ఆధారపడే రోగులకు అందుబాటు ధరల్లో వైద్య సేవలు అత్యవసరం," అని ఆమె సూచించారు.'కలలు ఇంకా సాధ్యమే': తాజా ఔషధాలు, సరైన చికిత్సతో రోగులు సాధారణ జీవితం గడపవచ్చని వైద్యులు చెబుతున్నారు. ఫిజియోథెరపీ, జీవనశైలి మార్పులు, పర్యవేక్షణతో వ్యాధిని నియంత్రించవచ్చని నిపుణుల సూచన. "అవగాహన, కరుణ, శాస్త్రీయ చికిత్సతో ఆర్థరైటిస్ రోగులు కూడా కలలు కనగలరు, సాధించగలరు, ఇతరులకు ప్రేరణగా నిలవగలరు," అని డా. రామినేని నాగ తేజస్విని అన్నారు."వ్యాధి మీ భవిష్యత్తును నిర్ణయించదు ు మీ సంకల్పమే నిర్ణయిస్తుంది."